SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ మంగళవారం 6-6-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 66 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ట్రా డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

304059

ప్రకటనలనుదూరి చేసేదాంబన్నా-వాస్తవాన్ని గమనించివేరండి!
అడ్మిషన్లు జూన్ 6నుండి-క్లాసులు జూన్ 15నుండి
హాస్టల్సు, లేబొరేటరీ, లిబ్రరీ వసతులు గల సంస్థ
1వ తరగతి నుండి డిగ్రీ తరగతుల వరకు శిక్షణ
మెడికల్ ఎంట్రెన్సు క్లాసులు జూన్ 30నుండి. గతసంవత్సరం 41మంది ఎన్నికయినారు.పూర్తి వివరాలుగల ప్రాస్పెక్టస్ రు1
శాంతా కాలేజి బ్రాడీపేట, గుంటూరు-2.
ఫోన్: 21522 పి. శ్రీమన్నారాయణ, ప్రిన్సిపాల్.

శాంతి నికేతన్ (కాన్వెంటుస్కూలు)
శాంతినగర్ :: గుడివాడ :: కృష్ణాజిల్లా
14-6-1972 నుండి క్లాసులు ప్రారంభం
నర్సరీ నుండి 7వ తరగతి వరకు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో, ఉత్తమ క్రమశిక్షణతో సమర్థవంతముగా నడుపబడుచున్నది. హాస్టలు వసతి గలదు.
అల్లూరి బసవయ్య బి.ఏ. (లిట్.)
ప్రిన్సిపాల్

# పట్టణాల్లో ఖాళీస్థలాల విక్రయాలు నిషేధిస్తూ ఆర్డినెన్స్

"సినిమాలకు అడిగింది పెళ్లి కొడుకుకు ఇరవైవేరింగ్ పొసయ్యాడా లేదా; అని కాదు; ఇప్పుడు ఏం చేస్తున్నాడూ అని."

## రాష్ట్రంలోని 85 పురపాలక ప్రాంతాలలో జూన్ 5వ తేదీ నుంచి అమలు

### హైదరాబాద్, విజయవాడ, విశాఖ మున్సిపల్ హద్దుల నుంచి 16 కిలోమీటర్లు. ఇతరచోట్ల 8 కిలోమీటర్ల లోపలి స్థలాలకు, విశాఖ ప్రాంతం గ్రామాలకు వర్తింపు

ఆంధ్రపత్రిక ప్రతినిధి హైదరాబాద్, జూన్ 5:

హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ నగరాలలోని, వాటికి 16 కిలోమీటర్ల పరిధిలోగల ఖాళీస్థలాల విక్రయాలను నిషేధిస్తూ రాష్ట్ర గవర్నరు నేడు ఒక ఆర్డినెన్స్ జారీ చేశారు.

ఈ ఆర్డినెన్సు తక్షణం అమలులోకి వస్తుంది.

గుంటూరు, వరంగల్, తిరుపతి, అనకాపల్లి రాజమండ్రి మొదలైన 82 పురపాలకసంఘ ప్రాంతాల్లో కూడా 8 కిలోమీటర్ల పరిధిలోగల ఖాళీస్థలాలు కొన్ని మినహాయింపులతో విక్రయించరాదని ఆర్డినెన్స్‌లో వుంది.

బస్తీ ప్రాంతాలుగా "నోటిఫై" చేసిన ప్రాంతాలకు కూడా ఈ ఆర్డినెన్సు నిబంధనలు వర్తిస్తాయి.

ఈ స్థలాలను జాతీయం చేయగలదని, అందుకు కేంద్రప్రభుత్వం ఒకశాసనంతీసుకురాగలదని కూడా తెలియచెప్పింది.

ఇవాళ మధ్యాహ్నం జరిగిన రాష్ట్ర మంత్రిమండలి ఇష్టాగోష్ఠి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం జరిగింది.

### ఆర్డినెన్స్ వివరాలు

ఆంధ్రప్రదేశ్ బస్తీ ప్రాంతాలలో ఖాళీస్థలాల (అన్యాక్రాంతం నిషేధం) ఆర్డినెన్స్— 1972 అనే పేరుతో నేటి నుంచి అమలులోకి వచ్చే విధంగా గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ ఈ ఆర్డినెన్సును జారీ చేశారు.

ఈ ఆర్డినెన్స్‌లోని 4వ సెక్షన్ ప్రకారం బస్తీ ప్రాంతాలలో ఏ విధమైన ఖాళీస్థలాన్ని కలిగివున్నా, ఈ ఆర్డినెన్స్ అమలు ప్రారంభమైన నాటికి, లేదా ఆ తర్వాత గాని ఆ ఖాళీస్థలాన్ని అమ్మడంగాని, బహుమతిగా ఇవ్వడంగాని, మార్పిడి చేయడంగాని తనఖా లేదా తదితరం, లేదా పంపిణీ లేదా ఒక ట్రస్టుగా ఏర్పాటు చేయడం వగయిరాలు చేసినప్పుడు ఈ ఆర్డినెన్స్ నిబంధనల ప్రకారము అవి చెల్లనేరవు.

అయితే ఏ వ్యక్తి అయినా వేయి చదరపు మీటర్ల విస్తీర్ణానికి మించకుండా ఒక ప్లాటుగా ఖాళీస్థలాన్ని కలిగివున్నప్పుడు అది ఒక సమగ్రమైన బ్లాకులో భాగంగా కాకుండా ఉన్నప్పుడు మాత్రం అలాంటి ప్లాటును అన్యాక్రాంతం చేయవచ్చు.

ఈ అన్యాక్రాంతం నిషేధం అనేది, ఒక డీక్రీ ద్వారా జరిగిన అమ్మకాలకు లేదా సివిల్ కోర్టుద్వారాలేదామరేదయినా అవార్డ్‌ద్వారా లేదా మరే ఇతర అధికారి ఆదేశం ద్వారా అన్యాక్రాంతం జరిగి ఉంటే అలాంటి దానికి కూడా వర్తిస్తుంది.

ఈ ఆర్డినెన్స్‌లో బస్తీ ప్రాంతం అనే పదానికి ఇచ్చిన నిర్వచనంలో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నియోజక అధికారం క్రిందకు వచ్చే ప్రాంతం, అలాగే ఇతర ప్రతి మునిసిపల్ ప్రాంతం, అలాగే ఈ కార్పొరేషన్, లేదా పురపాలకసంఘం సైనిక పరిధులనుంచి 16 కిలోమీటర్ల దూరానికి మించకుండా ఉండే ప్రాంతం అలాగే ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా బస్తీ ప్రాంతంగా భవిష్యత్తులో ఆయా ప్రాంతంలో జనాభా వృద్ధి, ప్రాజెక్టులు వాగయిరాల వల్ల బస్తీలు అభివృద్ధి చెందే అవకాశం ఉన్న ప్రాంతాలు ప్రకటించబడేవి అని నిర్వచనం చెప్పబడింది.

ప్రాథమిక దశలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్రంలోని అన్ని ఇతర మునిసిపాలిటీలు, హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, పురపాలకసంఘాలకు 16 కిలోమీటర్ల లోపలి ప్రాంతాలు ఈ ఆర్డినెన్స్ క్రింద జారీ చేయబడిన నోటిఫికేషన్‌లో చేర్చబడ్డాయి.

దీనికితోడు విశాఖపట్నం తాలూకాలోని అన్ని రెవెన్యూ గ్రామాలు అనకాపల్లి, భీమునిపట్నం తాలూకాలలోని కొన్ని గ్రామాలు, అక్కడ ఉన్న ఫ్యాక్టరీ నెట్‌వర్కు బట్టి ఈ ఆర్డినెన్స్ నిబంధనల క్రిందకు తీసుకుని రావటం జరిగింది. ఈ విధంగానే కొత్తగూడెం, నోటిఫైడ్ ప్రాంతం క్రిందకు వస్తే భాగాలు ఈ మునిసిపాలిటీ స్థానిక హద్దులనుంచి 8 కిలోమీటర్ల లోపల భాగాలకుకూడా ఈ ఆర్డినెన్స్ నిబంధనలు వర్తిస్తాయి.

ఈ ఆర్డినెన్స్ అమలులోకి వచ్చిన తరువాత ఈ ఖాళీ స్థలాలకు సంబంధించిన విభాగాలు, ట్రస్టుల నిర్వాహకులు సంబంధించిన పత్రం కూడా రిజిస్టర్ చేయడానికి వీలులేదు. అయితే ఈ ఆర్డినెన్స్ నిబంధనలు ప్రకారం అనుమతించిన అన్యాక్రాంతాలు క్రిందకు వచ్చే ప్రాంతాల రిజిస్ట్రేషన్ విషయంలో ఈ స్థలాలను బదలాయించేవారు నాలు చేసే ప్రభుత్వం నిర్ణయించిన డిక్లరేషన్ క్రింద రిజిస్టర్ చేయడానికి అవకాశాలు ఉంటాయి. ఈ ఆర్డినెన్స్ నిబంధనలు రాష్ట్రప్రభుత్వానికి, కేంద్రప్రభుత్వానికి స్థానిక సంస్థలకు పబ్లిక్ రంగం సంస్థలకు, బ్యాంకులకు, బలహీన వర్గాల గృహ నిర్మాణ సహకార సంఘాలకు, పరటాయింపబడే ఖాళీ స్థలాలకు వర్తించవు. విద్య, శాస్త్రీయ, పారిశ్రామిక వాణిజ్య వగయిరా ప్రయోజనాలకుగాను ట్రాన్స్‌ఫర్ జరిగే ఖాళీ భూములు నిసర్గములో చిక్కులు ఏవయినా వచ్చే సందర్భములో వాటిని తొలగించడానికి తగిన మినహాయింపులు అధికారాలను ప్రభుత్వము లూ ఆర్డినెన్స్ ద్వారా స్పష్టీకరించింది.

ఈ ఆర్డినెన్స్ నిబంధనలు దీని ప్రకారం రూపొందించే నియమాలు ఉల్లంఘించిన సందర్భాలలోను తప్పుడు దిక్లరేషనుదాఖలు అయిన సందర్భాలలోను శిక్షార్హమైన నేరాలుగా కూడా కొన్ని ఈ ఆర్డినెన్స్‌లో జరిగాయి.

రాష్ట్రంలో బస్తీల విస్తీర్ణాన్ని గరిష్ట పరిమితి విధించడానికి పార్లమెంటు శాసనం చేయాలని సిఫారసు చేస్తున్న అధికార తీర్మానాలను ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఉభయ సభలు ఇదివరకే చేశాయి.

కేంద్రం ఇందుకు సంబంధించిన చట్టం చేసేలోగా బస్తీలలో భారీ ఎత్తున ఖాళీ స్థలాల అన్యాక్రాంతం జరిగి ప్రభుత్వం ఏ లక్ష్యంలో బస్తీ అనుకుంటే ఆ లక్ష్యానికి భంగపాటు కలిగే అవకాశం ఉన్నదని ప్రభుత్వము ఆందోళన చెందింది.

అందువల్ల కొంతకాలం అన్యాక్రాంతాలు ప్రభుత్వ నిధానాలు అనుసరించి దెబ్బతీయకుండా ఉండడానికి, బస్తీలలో ఖాళీ స్థలాల చట్టాన్ని వాటిని ముఖ్యంగా త్వరితగతిని బస్తీలలో రూపొందనున్న ప్రాంతాలలో ఈ పరిణామాన్ని నిరోధించడానికిగాను, కేంద్రం సమగ్ర శాసనం చేసేలోగా బస్తీ ప్రాంతాల ఖాళీ స్థలాల అన్యాక్రాంతాలు కొన్ని మినహాయింపులతో, జరగకుండా నివారించడానికిగాను రాష్ట్రప్రభుత్వము ఈ ఆర్డినెన్స్‌ను జారీ చేయాలని నిర్ణయించింది.

—:o:—

## రు. 6 కోట్ల లోటుతో హిమాచల్ బడ్జెట్

సిమ్లా, జూన్ 5 : 6.1 కోట్ల రూపాయల లోటుతో, కొత్త పన్నులు లేకుండా 1972-73 సంవత్సరానికి సంబంధించిన హిమాచల్‌ప్రదేశ్ బడ్జెట్‌ను ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్. పార్మార్ నేడు రాష్ట్ర శాసన సభకు సమర్పించారు.

ఈ లోటును కేంద్రం యిచ్చే ప్రత్యేక సహాయంతో భర్తీ చేయడం జరుగుతుందని అయన తెలిపారు.

## దేవాదాయ, ధర్మాదాయ భూముల కౌలుదార్లకు జిరాయితీ హక్కు

### మైసూరు ప్రభుత్వ నిర్ణయం: దేవాలయాలు ధర్మసంస్థలకు వార్షికం చెల్లించే ఏర్పాటు

బెంగుళూరు, జూన్ 5 : మైసూరు రాష్ట్రంలోని దేవాదాయ—ధర్మాదాయ సంస్థల భూములను కవులుకు చేసేవారిని, ఆ భూముల యజమానులుగా చేయడానికి వీలుగా మైసూరు దేవాదాయ—ధర్మాదాయ సంస్థల చట్టాన్ని సవరించాలని మైసూరు మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

ముఖ్యమంత్రి శ్రీ దేవరాజఅర్సు ఈ విషయాన్ని సంబంధిత సమావేశం అనంతరం విలేకరులకు చెబుతూ ఈ నిర్ణయం వల్ల 369 వేల ఎకరాల భూమి కవులుదార్లకు అభ్యం కాగలదని, జిరాయితీ హక్కు పొందడానికిగాను కవులుదారులు ఈ భూములకు 127 లక్షల రూపాయల పరిహారం చెల్లించవలసి ఉంటుందని కూడా వివరించారు.

పాత ఈ నిర్ణయం వర్తించే దేవాదాయ ధర్మాదాయ సంస్థలు నిత్యపూజాదికాలు కొనసాగించడానికి, వాని సంస్థల నిర్వహణకుగాను ప్రభుత్వము సుమారు 17.69 లక్షల రూపాయల వార్షికం చెల్లించగలదని కూడా చెప్పడంజరుగు.

ఉచిత నేత్ర చికిత్సా శిబిరము

అనకాపల్లి, లయన్సుక్లబ్‌వారి ఆధ్వర్యమున పద్మశ్రీ డా. పి. శివారెడ్డి, సూపరింటెండెంటు, సరోజినీదేవి కంటిఆసుపత్రి, హైదరాబాద్ వారి బృందములోని ప్రముఖ వైద్య నిపుణులే జూన్ 7 నుండి 10 వరకు కంటి పరీక్షలు, వైద్యము 11, 12, 13, తేదీలలో ఆపరేషనులు ఉచితముగా జరుపబడును. ఆపరేషన్ చేయించుకొన్నవారికి ఉచిత భోజన మదుపాయములతోపాటు కంటి అద్దములు బహూకరించబడును. కంటి వ్యాధులతో బాధపడువారందరూ ఈ సదవకాశమును వినియోగించుకొన గోరుచున్నాము.

లయన్స్ క్లబ్ — అనకాపల్లి.

రాష్ట్ర రైతు మహాసభ

ది 7-6-72వ తేదీన అనగా బుధవారం ఉ: 8గం.లకు రాష్ట్రరైతుమహాసభ ఏలూరు Y.M.H.A.హాల్లో జరుగును.

ఈ సమావేశంలో ప్రభుత్వంవారు ప్రవేశపెట్టబోవు భూసంస్కరణలస్వరూపంగురించి కూలంకషంగా చర్చించి తగు నిర్ణయములు చేయుటకలదియున్నది. కావున రైతులు సోదరులు విధిగా పాల్గొని సమావేశమును జయప్రదము చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ సమావేశమును జయప్రదం చేయవలసినదిగా లోకసభ సభ్యులను, శాసనసభ సభ్యులను మరియు ప్రముఖులను అభ్యర్థిస్తున్నాము. ఇట్లు,

ఆహ్వాన సంఘం

## 8 మంది మంత్రులపై ఆరోపణలు కాంగ్రెస్ అధ్యక్షునిచే పరిశీలన

### ఇస్మాయిల్ వెల్లడి: మరో 1400 మందిపై ఆరోపణలు కేంద్ర సంఘానికి నివేదన

ఆంధ్రపత్రిక ప్రతినిధి హైదరాబాద్, జూన్ 5:

ఇటీవల శాసనసభ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల కొందరికి వ్యతిరేకంగా పని చేస్తున్నట్లుగా ఎనిమిది మంది రాష్ట్ర మంత్రులు, శాసనమండలి ప్రస్తుత అధ్యక్షునిపై వచ్చిన ఆరోపణలను అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షునికి తగుచర్య నిమిత్త నివేదించినట్లు ప్రదేశ్ కాంగ్రెస్ తాత్కాలిక సంఘ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ నేడిక్కడ తెలిపారు.

అఖిల భారత కాంగ్రెసు సభలకు హాజరై నిన్నన రాజధానికి తిరిగి వచ్చిన శ్రీ ఇస్మాయిల్ గాంధీ భవనంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఎ. ఐ. సి. సి. అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాల్‌శర్మ ఈ ఆరోపణల విషయంలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుతో సంప్రదించి, అవసరమైన చర్య తీసుకోగలరని పేర్కొన్నారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, మంత్రులు శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, సాగి సూర్యనారాయణరాజు, మాణిక్యరావు, జి. రాజారాం, భాట్టం శ్రీరామమూర్తి, కె. గోపాలనాయుడు, కె. ప్రభాకరరెడ్డి, శాసనమండలి అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి తమ తమ జిల్లాలలో కొందరు కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేసినట్లు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి అనేకమైన ఆరోపణలు అందాయి.

ఒక ప్రశ్నకుఆయనజవాబిస్తూ, రాష్ట్రంలో పార్టీ నుంచి తాత్కాలికంగా తొలగించబడిన పదిహేనుమంది వ్యవహారం అఖిల భారత కాంగ్రెస్ సంఘం యొక్క క్రమ శిక్షణ సంఘానికి నివేదించడం జరిగిందనీ, ఇలా జరిగిన తరువాత ఆ సందర్భంలో రాష్ట్ర కాంగ్రెస్ చర్యను నిలుపుదల చేసే అధికారం ఎవరికీ ఉండదనీ వివరించారు.

రాష్ట్ర కాంగ్రెస్‌కు చెందిన రెండువేల మందిపై పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నట్లు ఆరోపణలు వచ్చినవని ఆయన చెప్పారు. ఈ రెండువేలలో, 14 వందలకేసులు కేంద్ర సంఘం పరిశీలన కోసం పంపడం జరిగిందనీ, మిగిలిన ఆరువందల కేసులను గురించి వివరణ చేయడానికి ఒక ప్రముఖ న్యాయవాది ఎవరయినా అధ్యక్షుడుగా ఒక సంఘం తాము నియమించబోతున్నామని ఆయన అన్నారు. అఖిలభారత కాంగ్రెసు సంఘం పరిశీలన కోసం నివేదించిన పద్నాలుగు వందల కేసులలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కామబ్రహ్మానందరెడ్డి తెలంగాణా ప్రాంతీయ సంఘం పూర్వ అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు మొదలయిన వారిపై వచ్చిన ఆరోపణల కేసులు కూడా ఉన్నట్లు శ్రీ ఇస్మాయిల్ తెలియజేశారు.

రాష్ట్ర కాంగ్రెసు అధికార పరిధి క్రిందికి వచ్చే ఆరువందల కేసులలో సుమారు 25 మంది శాసన సభ్యులకు సంబంధించినవి కూడా ఉన్నట్లు ఆయన తెలిపారు.

ఎ.ఐ.సి.సి. పరిశీలనార్థంనివేదించిన పద్నాలుగు వందల కేసులలో ప్రాథమికంగా నేరం ఉన్నదని భావిస్తున్నామనితాము ఎ. ఐ. సి. సి.కి ప్రాణామని శ్రీ ఇస్మాయిల్ చెప్పారు. ఆ కేసుల వెంట జిల్లా పరిశీలకులు అందజేసిన నివేదికలను కూడా ఎ. ఐ. సి. సి.కి పంపామని ఆయన అన్నారు.

## రాష్ట్ర రాజకీయ మహాసభ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జూన్ 5: వచ్చే ఆగస్టు మాసం మొదటి వారంలో హైదరాబాదులో జరిగే రాష్ట్ర రాజకీయ మహాసభకు కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శంకర్‌దయాల్‌శర్మ ప్రారంభోత్సవం చేస్తారనీ, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకూడా ఈ సభలో పాల్గొనవచ్చునని ప్రదేశ్ కాంగ్రెస్ తాత్కాలికసంఘం అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ నేడిక్కడ చెప్పారు.

దేశ స్వాతంత్ర్య రజతోత్సవ సందర్భంగా ఈ మహాసభ జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రజతోత్సవాల కొరకు త్వరలో పార్టీ స్థాయిలో ఒక సంఘాన్ని నియమించనున్నట్లు ఆయన తెలియజేశారు.

## విజయవాడలో అగ్ని ప్రమాదాలు

### 150 ఇళ్లు దగ్ధం

విజయవాడ, జూన్ 5: ఈ రోజు మధ్యాహ్నం 1 గంటకు సీతారామపురం, ప్రజాశక్తినగర్, కనకదుర్గాపేటలలో అగ్ని ప్రమాదాలు సంభవించి సుమారు 150 ఇళ్లు తగులబడిపోయినవి.

సాయంత్రం 5 గంటల వరకు మంటలు ఇంకా చల్లారలేదని అగ్నిమాపక దళాలు శాయశక్తులా మంటలు చల్లార్చడానికి ప్రయత్నం చేస్తున్నా వడగాలి విపరీతంగా వున్నందున ఇంకా అదుపులోకి రాలేదని తెలియచెప్పింది. పూర్తి వివరాలు ఇంకా అందలేదు.

## పొగాకు బోర్డు ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం నిర్ణయం

### మంత్రి శ్రీ మిశ్రా ప్రకటన: శ్రీ రఘురామయ్య హర్షం

న్యూఢిల్లీ, జూన్ 5 : పొగాకు ఉత్పత్తిదారుల ప్రయోజనాలను, పరిశ్రమల ప్రయోజనాలను సమాచేయడుకు పొగాకు బోర్డును ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ బోర్డులో నిజాయితీ వాణిజ్యం, వ్యవసాయ, మంత్రిత్వశాఖల ప్రతినిధులు, ఆంధ్ర పైపూరు ప్రభుత్వాల ప్రతినిధులు సభ్యులుగా వుంటారు. పొగాకు బోర్డు ఏర్పాటు చేస్తున్న సమాచారాన్ని మాజీ కేంద్రమంత్రి ప్రస్తుత పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ కొత్తరఘురామయ్యను విదేశీవాణిజ్యశాఖా మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా తెలియజేశారు.

శ్రీ రఘురామయ్య, శ్రీ ఎల్. ఎన్. మిశ్రా వ్యవసాయశాఖ మంత్రిని అధికారుల్ని కలుసుకుని పొగాకు బోర్డును ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత గురించి గట్టిగా చెప్పారు.

శ్రీ రఘురామయ్య నేడొక ప్రకటన చేస్తూ, ఇటువంటి తగుచుచితమైన చర్య తీసుకున్నందుకు పొగాకు రంగంలోని వారందరూ భారత ప్రభుత్వానికి, ప్రధానమంత్రికి కృతజ్ఞులై వుంటారని పేర్కొన్నారు.

## జకర్తాలో భుట్టో ముజీబ్‌ల సమావేశం ప్రతిపాదన

### బంగ్లాదేశ్ తిరస్కృతి

కపులాలంపూర్, జూన్ 5 : భుట్టో ముజిబుర్‌రెహమాన్‌ల మధ్య సమావేశాన్ని జకార్తాలో ఏర్పాటుచేయాలని కాంబోడియా విదేశాంగ మంత్రి అబ్దుల్‌సమద్ నిరాకరించారు.

డాక్టర్ హాలిక్ గజ్లమాబాద్ నుంచి తిరిగివచ్చారు.

పాక్, బంగ్లాదేశ్‌ల మధ్య విభేదాలను పరిష్కరించుకోవడానికి భుట్టో, ముజీబ్‌ల మధ్య సమావేశం జరిగే అవకాశం ఉన్నదని, తాను ఆశిస్తున్నట్లు డాక్టర్ హాలిక్ చెప్పారు.

## షేక్ అబ్దుల్లాపై ఆంక్షల రద్దుకు కాశ్మీర్ ప్రభుత్వం నిర్ణయం

శ్రీనగర్, మే 5 : షేక్ మహమ్మద్ అబ్దుల్లాపై బహిష్కరణ ఉత్తర్వులను జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం రద్దు చేసింది.

నేడు ఉదయం రాష్ట్ర మంత్రివర్గం సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

రోగద జిల్లా 7 వరకు బహిష్కరించబడిన ఈ బహిష్కరణ ఉత్తర్వులను మూడు రోజులు ముందుగానే రద్దు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన ఫ్రంట్ అధ్యక్షుడు మీర్జా అఫ్జల్‌బేగ్, ప్రధాన కార్యదర్శి బి. ఎం. షాలు రాష్ట్రంలో ప్రవేశించరాదని విధించిన నిషేధపుటుత్తర్వు లను కూడా ఇటీవల రద్దు చేసింది.



పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు

శ్రీ తెల్లబాటి నారాయణగారి జీవితముపై లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్‌ఇండియా డివిజనల్ ఆఫీసు, మచిలీపట్నం జారీ చేసిన నం. ఎస్ 36343535 నెంబరు గల పాలసీ పోయినట్లు నోటీసు వచ్చినందున ఈ తేది నుండి 1 నెల రోజులలోగా మాకు ఎటువంటి ఆక్షేపణలు నిచో డూప్లికేటు పాలసీ జారీ చేయగలము.

మచిలీపట్నం తేది. 5.6.72 } (సం) ఎం. రామారావు. సీనియర్ డివిజనల్ మేనేజరు

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (మద్రాసుడివిజనల్ ఆఫీసు తిరువళ్లి హామీదారు (నెం.39,జి.ఎం.సీరీ) శ్రీ సి. శ్రీనివాసమూర్తి జీవితంపై మాచేజారీచేయబడి 43186608 నెం.గల పాలసీ పోయినట్లు మాకు నోటీసువచ్చినది. ఈ తేదీ అగాయితు ఒకనెలలోగానిలాటిఆక్షేపణ మాకుచేరకున్నదిూపక్షి కేటు పాలిసీ జారీచేయబడునని ఐదునూలాంగా తెలియచేయడమైనది.

మద్రాసు, 4—6—72. } ఎస్.ఎన్. శివం సీనియర్ డివిజనల్ మేనేజరు,



ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

పి క్రింద ... ఐటముల సరఫరా నిమిత్తము సీలు వేసిన టెండర్లను వర్షేస్ ఆఫీసర్ (ఎం. ఎల్.) ఏ పి ఎస్ ఆర్ టి సి, ముషీరాబాద్, హైదరాబాద్—20 వారు ఆయా ఐటముల కెదురుగా తెలిపిన తేదీల వరకు స్వీకరించెదరు.

| క్రమ నెం. | వివరములు | సుమారు యూనిట్ పరిమాణం | ముగింపు తేది |
|---|---|---|---|
| 1. | సోల్డర్ స్టిక్స్ 50% లెడ్, 50% టిన్ వుండవలెను. | 2500 కేజీలు | 4—7—72 |
| 2. | డ్రై కెమికల్ టైప్ ఎక్స్టింగ్విషర్స్ 0.91 కేజీలు, 6.45 క.సెం.మీ కి 113.4 కేజీలు (02 ప్రెషర్డ్ కెపాసిటీ కలిగి యుండి 3 ఎం.ఎం మందం గల ఎం.ఎస్. బ్రాకెట్ కలిగియుండవలెను. | 240 సంఖ్య | 5—7—72 |
| 3. | వివిధ పరిమాణములలో ఎం. ఎస్. ట్యూబింగ్ | (ఇవ్వబడుతున్న దాఖలా ప్రకారం) | 6—7—72 |

పూర్తి వివరములతో కూడిన ఖాళీ టెండరు ఫారములను వర్షేస్ ఆఫీసర్ (ఎం. ఎల్) వారి నుండి రు. 5—00 (ఐదు రూపాయలు) వంతున ఒక్కొక్క ఐటమునకు నగదుగా లేక పని ఆర్డరు ద్వారా చెల్లించి పొంద వచ్చును.

టెండర్లు రు. 1000—00 (వెయ్యి రూపాయలు)లను ధరావతు క్రింద నగదుగా లేక డిమాండు డ్రాఫ్టు రూపములో చీఫ్ అకౌంట్సు ఆఫీసర్, ఏ పి ఎస్ ఆర్ టి సి, ముషీరాబాద్, హైదరాబాద్—20 వారి పేర్న డ్రా చేసి, ప్రతి టెండరుకు జతపర్చి సమర్పించవలెను. ఆ విధంగా లేని టెండర్లు పరిశీలింపబడవు.

పై ప్రతి ఐటమున కెదురుగా తెలిపిన తేదీలలో టెండర్లు మ. 2—30 గంటల వరకు స్వీకరించి అదే రోజు మ: 3 గంటలకు తెరచెదరు.

ముషీరాబాద్, హైదరాబాద్—20. } జనరల్ మేనేజర్.



కడప పురపాలక సంఘం

టెండరు నోటీసు

కడప పురపాలక సంఘ పరిధిలోపల క్రింద కనుపరచిన పనిని నిర్వర్తించు నిమిత్తం నమోదు కాబడిన కంట్రాక్టరులనుండి మరియు ఇంజనీరింగు ఫర్మ్సు మరియు జిల్లాలోని మరియు జిల్లా వెలుపలి రిజిస్టరు కంట్రాక్టరుల నుండి కూడ సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. అట్టివారు ముందుగా మునిసిపాలిటీలో కంట్రాక్టరుగా రిజిస్టరు చేయించుకొని టెండరు పంపవలయును. సీలువేసిన టెండర్లు తేది 22—6—72 (గురువారము) సాయంత్రం 4—00 గంటలవరకు మునిసిపల్ ఆఫీసునందు కమీషనరు గారిచేగాని లేక వారిచే అధికారము పొందబడిన వారిచేగాని తీసుకొనబడును. అదే రోజు సాయంత్రం 4—30 గంటలకు కంట్రాక్టరు లేక వారిచే అధికారము పొందబడిన వారి యెదుట టెండరు షరతులకు లోబడి తెరువబడును. టెండరు షెడ్యూళ్ళు పొందగోరు వారు రు. 10 లు మునిసిపల్ ట్రెజరీయందు చెల్లించి ఆఫీసు పనివేయు వేళలయందు 12—6—72 నుండి 19—6—72 వరకు పొందవచ్చును. టెండరు డిపాజిట్టు కట్టదలచిన వారు తేది 20—6—72 లేక అంతకులోగా నగదు రూపముగా చెల్లించి రసీదు జతపరచి టెండరు వేయవలయును.

| వరుస నెం. | పని పేరు | ఎస్టిమేటు మొత్తం | ధరావతు |
|---|---|---|---|
| 1. | దేవుని కడప రోడ్డులో షాపు రూములను మరియు స్టాల్సులను కట్టుటకు. | రు. 2,25,000 | రు. 5625 |

కడప, తేది: 2.6.72. } (సం) వి. శ్రీపతి మునిసిపల్ కమీషనరు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ; రహదార్లు మరియు భవనములు శాఖ

టెండరు నోటీసు నెం. 4—D2—72—73 తేది 21.5.72

ఈ దిగువ పేర్కొనబడిన పనికి లమ్సమ్ కాంట్రాక్టు పద్ధతిపై శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, రహదార్లు, భవనముల శాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ వారిచే సీలు వేసిన టెండర్లు నమోదు చేయబడిన పని కెదురుగా నుదహరించిన తరగతులకు చెందిన కంట్రాక్టర్లు నుండి మరియు సేరుపొందిన కంపెనీల వారి వద్ద నుండి ది. 5—7—72 సాయంత్రం 3 గంటల వరకు తీసుకొనబడును. అదే రోజు సా. 3—30 గంటలకు టెండర్లు తెరువబడును.

| వరుస నెం. | పని పేరు | ప్రధాన పనుల పరిమాణం | సుమారు ధరావతు మొత్తము | టెండరు ఫారము వెల | టెండరు పత్రము వెల | టెండరు పత్రము కొనుటకు కడవలసిన తరగతి | టెండరు పత్రము కొనుటకు అర్హత గల తరగతి |
|---|---|---|---|---|---|---|---|
| (1) | ఇన్పాపురములో 30 పడకల ఆసుపత్రి భవనము నిర్మించుట. | రూ. 6,100 | ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, స్పెషల్ బిల్డింగ్సు డివిజన్, విశాఖపట్టణము | రూ. పై. 51—50 | 12 సంవత్సరములు | సి | సి |

టెండరు పత్రములకొరకు దరఖాస్తులను శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, రహదార్లు, భవనముల శాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ వారికి పంపుము వాటితోపాటు చలాను, నిర్దేశించబడిన మొత్తమును "ఏ. డబ్ల్యు. III అదర్ రిమిటెన్సు" జమకు పైన పేర్కొనబడిన ఆయా మొత్తమును ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారికి జమచేసి వీనితో నమోదు చేయబడిన ధృవపత్రముల నకలు పంపుము ది. 24—6—72 సాయంత్రము 5 గంటల లోపున పేరునట్లు పంపవలెను. టెండరు పత్రములు ది. 26—6—72 నుండి 1—7—72 వరకు శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., రహదార్లు, భవనములశాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ వారునుండి పొందవచ్చును. శ్రీ సూపరింటెండింగు ఇంజనీరువారు ఏ కారణమున్నైనను తగిన విధముగా నిరూపించ నవసరములేకయే తమ ఇష్టమును బట్టి టెండరునైనను తిరస్కరించుటకు అధికారమును పొందియున్నారు. ఎట్టి పరిస్థితులలో టెండరు పత్రము కొరకు జమచేసిన సొమ్ము వాపసు యబడదు. టెండరు పత్రములు పోస్టులో పంపబడవు.

సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. (ఆర్ అండ్ బి), కాకినాడ సర్కిలు, కాకినాడ.


## పశ్చిమ గోదావరిలో ధాన్య సేకరణ

### రోల్ సప్లయిల మంత్రి సూచన

ఏలూరు, జూన్ 5: దుర్నిష్టి పాంతాలలో ధాన్యం డిపోల ద్వారా సులభక బియ్యం సరఫరా జరగటం అన్నది పోత్సాహకరమైన ధాన్య సేకరణ ద్వారా జరిగినప్పుడే ధరలు అందుబాటులో ఉంటాయని సివిలు సప్లయిస్ శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ఇచ్చట రెవెన్యూ అధికారుల, అధికారుల సమావేశంలో ధాన్య సేకరణ కార్యక్రమాన్ని సమీక్షిస్తూ అన్నారు.

రైల్వే వాగన్ల కొరత వల్ల, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి గిడ్డంగుల వసతులు చాలక పోవడం వల్ల ధాన్య సేకరణకు ఆటంకం కలుగుతోందని వారు అన్నారు. ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు పర్మిట్లు జారీ చేసేముందు ఇచ్చట కుటుంబ అవసరాలకు తగిన నిల్వలు ఉంచబడేలా చూడాలి అని కూడా వారు చెప్పారు.

శాసన సభ్యులు శ్రీ అల్లా హనుమంతరావు మాట్లాడుతూ ధాన్య సేకరణ విషయములో పెద్ద భూస్వాములు పడిక వేయబడి సన్నకారు రైతులు ఇబ్బంది పెట్టబడకుండా చూడాలన్నారు. గత సంవత్సరంనినిపుడంతా రుణకు మేలిరకం బియ్యంసరఫరా చేయటంలో వారు పోలీసు విఫలమయ్యారని విమర్శించారు.

శాసన సభ్యులు శ్రీ విజయనరసింహరాజు కూడా ప్రసంగించారు.

రెవెన్యూ బోర్డు అయిదవ సభ్యులు శ్రీ కె. వి. రావ్, సివిలు సప్లయిస్ శాఖ డైరెక్టరు శ్రీ డబ్ల్యు. ఎస్. వాన్ఫ్రెడ్, జిల్లా కలెక్టరు గోవిందరాజన్ తదితరులు చర్చలో పాల్గొన్నారు. స్వ. వి.

—:o:—

## మచిలీపట్నం అభివృద్ధి సంఘం

మచిలీపట్నం, జూన్ 5: గురువారం సాయంత్రం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంబందరులో శ్రీ కాశీనాథుని పూర్ణమల్లిఖార్జునుడు అధ్యక్షతన జరిగిన మచిలీపట్టణం డెవలప్‌మెంటు కార్యాచరణ సంఘ ప్రథమ సమావేశం జరిగింది.

మచిలీపట్టణం యొక్క అభివృద్ధికిగాను అవసరమగు మార్గములను అన్వేషించి, ప్రభుత్వము వారి దృష్టికి తీసుకొని వచ్చి అవసరమగు చర్యలు నిర్వహించుటకు గాను మచిలీపట్టణం అభివృద్ధి కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేయడమైనది. కమిటీకి అధ్యక్షులుగా శ్రీ కాశీనాథుని పూర్ణమల్లిఖార్జునుడు కార్యదర్శిగా శ్రీ ఎం. జి. ఎం. బాబర్‌అలీఖాన్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. ఈ కమిటీలోనికి అవసరమగు యితర సభ్యులను కో-ఆప్ట్ చేసుకొనుటకు అధ్యక్షుల వారికి అధికారమివ్వడమైనది.

# భారత్ దిగుమతులను హెచ్చుగా తగ్గించరాదు

### సపంచ బ్యాంకు నివేదికలో సూచన

న్యూఢిల్లీ, జూన్ 5 : భారతదేశం స్వావలంబనం కోసం కృషి చేయవచ్చునని, కాని అదే సమయంలో దిగుమతులను తగ్గించుకునే విధానాలు ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగే విధంగా రూపొందించరాదని ప్రపంచ బ్యాంకు తన నివేదికలో సూచించింది.

భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచ బ్యాంకు నివేదిక తయారు చేసింది.

ఈ నివేదికను భారత సహాయక సంస్థ ఈ నెల 12, 13 తేదీలలో పారిస్‌లో సమావేశమైనప్పుడు సమీక్షిస్తుంది.

క్రమంగా దిగుమతులు తగ్గించుకొనడానికి, ఎగుమతులు పెంచుకొనడానికి భారత్ చర్యలు తీసుకొనడానికి ప్రపంచ బ్యాంకు ఆమోదించింది.

భారత్‌లో పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన దిగుమతులను ఈ నివేదికలో పేర్కొన్నారు. విదేశీ సహాయం 125 కోట్ల డాలర్లు ఉండవచ్చునని, దీనిలో 1972—33 సంవత్సరంలో బకాయిలు చెల్లించే డబ్బు కూడా చేరి ఉంటుందని నివేదికలో పేర్కొనబడింది.

బకాయిలు తిరిగి చెల్లించడానికి భారత్ సహాయక సంస్థ దేశాలు ఎంత మొత్తాలు సహాయం చేయగలవన్నది ఇప్పుడు ప్రధాన సమస్యగా ఉన్నది.

నాల్గవ ప్రణాళికలో మిగతా రెండు సంవత్సరాలలోను భారత్, 20 కోట్ల డాలర్ల చొప్పున బకాయిలు చెల్లించాలని ప్రపంచ బ్యాంకు నివేదికలో సూచించబడింది. దీని వల్ల భారత్ తిరిగి చెల్లించే డబ్బు గతంలో కంటే ఏటా రెట్టింపు పెరుగుతుందన్నమాట.

ప్రపంచ బ్యాంకు సలహాదారుడు డాక్టర్ హెచ్. సి. కూంబ్స్ భారత్ సహాయక దేశాలతో సంప్రదించారు. ఢిల్లీ సచివాలయంలోజరిపారు.

## కేరళ జైలులో గోపాలన్ ప్రభృతుల నిరశన దీక్ష

త్రివేండ్రం, జూన్ 5: కేరళలో భూమి ఆక్రమణ ఉద్యమం సందర్భంగా అరెస్టయి ప్రస్తుతం సెంట్రల్ జైల్లో వున్న మార్క్సిస్టు నాయకుడు, పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్, మిగతా 250 మందిఖయిదీలు జైలులో ఖయిదీలను అమిత సంఖ్యలో ఉంచినందుకు, నీటి సరఫరా లేనందుకు, నాసికరకం ఆహారం సరఫరా చేస్తున్నందుకు నిరసనగా నేడొక్కరోజు నిరశన దీక్ష పూనారు.

# అనుకున్న విధంగా పాక్, భారత అధినాయక సభ

### ప్రధాని శ్రీమతిగాంధి ఆశాభావం: భుట్టో తన మనస్సు మార్చుకోబోరని విశ్వాసం

రాయ్‌పూర్, జూన్ 5: భారత, పాకిస్తాన్ల మధ్య విభేదాల పరిష్కారానికి ఉద్దేశించి ఉభయ దేశాలమధ్య జరప తలపెట్టిన అధినాయక సభ అనుకున్న ప్రకారం జరగగలదని భుట్టో తన మనస్సు మార్చుకోబోరన్న ఆశాభావాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు వ్యక్తం చేశారు.

ఇక్కడ నేటి మధ్యాహ్నం మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రధాని ప్రసంగిస్తూ, బాంగ్లా తన పొరుగు దేశంలో శాంతియుతంగాను, మైత్రి భావంతోను జీవించాలని వాంఛిస్తున్నదని అన్నారు. పాకిస్తాన్ నాయకులు కూడా భారత్‌తో యుద్ధం తమకు హానికలిగించినదని గుర్తించి వుంటారని అన్నారు.

పాకిస్తాన్ దేశం, ప్రజలు సంక్షేమాన్ని భారత వాంఛిస్తున్నదని, వారిపట్ల మనకు ఎలాంటి విద్వేషం లేదని, మనం అనుకున్నది చేసినది సరి అయిన పని అనిచరిత్ర ఋజువు చేసిందని శ్రీమతి గాంధి అన్నారు.

## రాయపూర్‌కు ప్రధాని రాక

### 2 రోజుల పర్యటనకు

రాయ్‌పూర్, జూన్ 5: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. రాయ్‌పూర్, బస్తర్‌లలో శ్రీమతిగాంధి రెండురోజులపాటు పర్యటిస్తారు.

ఇక్కడికి 12 మైళ్ల దూరంలో నిమని విహారాశ్రమంలో శ్రీమతి గాంధికి కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాల్ శర్మ ప్రభృతులు స్వాగతం ఇచ్చారు. శ్రీ శర్మ భర్కడికి ప్రధానకన్నా ముందుగా వచ్చారు.

రాయ్‌పూర్‌కు సుమారు అరువైళ్ల దూరంలో మహాసంది నదీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడానికి శ్రీమతి గాంధి హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్లారు. ఆమెవెంట మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథి కూడా వెళ్లారు.

## విశాఖకు గోదావరి జలాల తరలింపాలి

### మంత్రి శ్రీ సూర్యనారాయణరాజు వివరణ

స్వకీయ విలేఖరి

విశాఖపట్నం, జూన్ 5 : గోదావరి జలాలు ఆ జిల్లాకు తరలించడం సిద్ధాంతపరమైన ధరలో సరళతర చేయటం ఆ జిల్లాలో పరిశ్రమలు ఎక్కువ కావడం అత్యంత అవసరమని శ్రీ పాగి సూర్యనారాయణరాజు ఆబ్కారీ శాఖమంత్రి శ్రీయుత కె. ఎస్. రత్నం పారిశ్రామికవేత్తలు, జిల్లా పరిశ్రమల సదస్సులో చెప్పారు. ఈ సదస్సుకు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు హాజరైనారు. శ్రీ ఎస్. బుర్లెయ్య విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు అధ్యక్షత వహించారు.

శ్రీ బుర్లెయ్య ఇంజనీర్లకు చదువే కాక అనుభవము ముఖ్యమన్నారు. ఈ అనుభవము కలిగించడానికి ప్రత్యేకమైన కోర్సులలో తరిఫీదు అవసరమన్నారు.

శ్రీ రత్నం రెండు జనవరి మిల్లులు ఒక్కడ స్థాపించడం అవసరమన్నారు. శ్రీ ఎం. వి. భద్రం ఇంజనీర్లకు ప్రత్యేకంగా సహకార సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సహకార సంఘాలు డబ్బు సంపాదన పెడితే ఇంజనీర్ల ప్రాజెక్టులు కంట్రాక్టులు తీసుకునేందుకు అనువుగా ఉంటుందన్నారు.

స్టేట్ బ్యాంకు ఏజంటు జనరల్ రూ 5 కోట్ల పరిశ్రమల స్థాపనకు రుణాలు యివడమైనదన్నారు.

## అధిక రాలుబడినిచ్చే వరిపైరకు రాష్ట్రవ్యాప్తంగా విత్తనాలు పంపిణీ

### వ్యవసాయశాఖడైరక్టర్ వెల్లడి: రుణాలు, ఎరువులు క్రిమిసంహారక ఔషధాల సప్లయిలో సదుపాయం

విజయవాడ, జూన్ 5 ఈ వ్యవసాయ తరుణంలో అధిక రాలుబడినిచ్చే వరి విత్తనాలు రైతులకు బారీ ఎత్తున పంపిణీ చేస్తున్నామని, ఐ. ఆర్. 8, జయ, ఐ. ఆర్. 20, రత్న వంటి వరి విత్తనాలు దాదాపు 3 నెల టన్నులు రాష్ట్రం అంతటా పంపిణీ అవుతున్నాయని వ్యవసాయ శాఖ డైరెక్టర్ నేడిక్కడ వెల్లడించారు. ఈ విత్తనాలు అన్ని జిల్లాలకు సరఫరాఅయి అవి ఇప్పుడు పంపిణీలో ఉన్నట్లు ఆయన చెప్పారు.

ఇదిగాక అధిక రాలుబడి నిచ్చే పరివంగడలలో తాజా రకాలకు చెందిన ఐ. ఇ. టి. 1991, ఐ. ఇ. టి. 1039 విత్తనాలను కూడా సమృద్ధిగా రాష్ట్రంలో వేలాది రైతులకు ఉచితంగా ఇస్తున్నామని, ఈ విత్తనాలను వంటకు విడుదల చేసేలోపుగా ఈ రకాల వరిపైరు వేసిన ఎడల ఇబ్బందులేమైనా ఉన్నాయేమో తెలుసుకోడానికి రైతులవద్ద తగినంతగా విత్తనాలు నిల్వ ఉండేట్లు చూచేందుకు ప్రయోగాత్మకంగా ఈ పథకం ఉద్దేశించామని వ్యవసాయ శాఖ డైరెక్టరు వివరించారు.

అధిక రాలుబడి వరివంగడాలను వేసే ఏ రైతుకూ సరఫరా నిరాకరించవద్దని సహకార శాఖకు ఉత్తర్వులు ఇవ్వడమైనది. ఈ ఈ పరపతి విషయంలో ఇవ్వవలసిన ప్రత్యేక సదుపాయాల కూడా తెలియజేయడం జరిగింది.

అధిక రాలుబడి వరి పైర్లు వేసే రైతులకు ముక్కాలిన్నడానికి వ్యవసాయ శాఖద్వారా 5 కోట్ల రూపాయలు నిధులు చేయబడుతుంది. ఈ రకాల వరి పైర్లు వేసే రైతులకు రసాయనిక ఎరువులు ప్రత్యేకంగా కేటాయింపు చేయడం జరుగుతుంది.

వరి నారుమళ్ల పెంపకంలో ఎవరికి తోచినట్లు వారు విడిపిడిగా పెంచుకొంటున్నారు. అలా కాకుండా ఒక గ్రామంలో రైతులందరు చేరి, అధిక రాలుబడి వరివంగడాలను ఎలా పెంచుకోవాలో తెలిసేందుకు శిక్షణం తప్పనిసరి ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. వర్షాలు పడగానే సదరాలలో నాట్లువేయడానికి వీలుగా సొంత జలాధారం క్రింద కుదిమట్టంగా ఉన్న కొత్త ప్రాంతాలలో అధిక రాలుబడి వరివంగడాల నారుమళ్లు పెంచే రైతులకు క్రిమి సంహారక ఔషధాలను ప్రత్యేకంగా తగ్గింపుధరలకు సప్లై చేయడానికి ఏర్పాటు జరిగింది అని వ్యవసాయశాఖ డైరెక్టరు తెలియజేశారు.

## రెవెన్యూ కన్వెన్షన్ కమిటీ

### హైదరాబాదుకు రాక

హైదరాబాద్, జూన్ 5 : శ్రీ ఆర్. కె. సిద్ధా అధ్యక్షతను రెవెన్యూ కన్వెన్షన్ కమిటీ వారు వచ్చినుధ్య ఇక్కడ సందర్శనకు వచ్చారు. రేపు వారు రాష్ట్రంలోని మెదక్ జిల్లా పర్యటిస్తారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వాణిజ్య మండలిలో సమావేశాలు జరుపుతారు.

7వ తేదీన విజయవాడ చేరి, డివిజనల్ అధికారులతో సమావేశాలు జరిపి 8వ తేదీకి సికింద్రాబాద్ చేరుకొని జనరల్ మేనేజరులను కలుసుకుంటారు. 9వ తేదీన విశాఖలో పర్యటిస్తారు.

## రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి

### ఈ ఏడాదికి రూ. 10 లక్షల కేటాయింపు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జూన్ 5 : రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి 1972—73 వార్షిక బడ్జెట్‌లో పది లక్షల రూపాయలు కేటాయించినట్లు క్రీడాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. శ్యామారావు నేడు ఇచ్చట సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

క్రీడాభివృద్ధికి వార్షిక ప్రణాళికల కేటాయింపు జరగడం ఇదే ప్రథమమని మంత్రి వెల్లడించారు. ఈ మొత్తం కాక, ప్రభుత్వం గ్రాంట్ల నుంచి ఎనిమిది లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో స్టేడియంలు, ఆట స్థలాలు, ఈతకొలనులు అభివృద్ధికి ఈ మొత్తము వినియోగించబడుతున్నదని ఆయన చెప్పారు.

కళాశాలలో ఈతకొలను పూర్తి కావడానికి తగు చిరులు ప్రభుత్వం సమకూర్చగలదని శ్రీ శ్యామారావు చెప్పారు.

సికింద్రాబాద్‌లో ఈతకొలను రాష్ట్ర క్రీడాసంస్థలకి అప్పగించనలసినదిగా నగర పాలక సంఘం కమిషనరుకు కోరినట్లు శ్రీ శ్యామారావు పేర్కొన్నారు.

—:o:—

## ఇండోర్ లోక్‌సభ సీటు: కొత్త కాంగ్రెస్ విజయం

ఇండోర్, జూన్ 5 : ఇండోర్, లోక్‌సభ సీటుకు జరిగిన ఉప ఎన్నికలో కొత్త కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రాంసింగ్‌భర్మ గెలుపొందారు. పోటీ చేసినవారిలో సమీప సోషలిస్టు అభ్యర్థి శ్రీ కల్యాణ్‌జైన్‌పై 15,611 వోట్ల తేడాతో విజేతగా నిలిచారు.

# ఢిల్లీలో వాజ్‌పాయ్ ప్రభృతుల అరెస్టు

### ఆకాశవాణి వద్ద నిషేధపుటుత్తర్వులను ఉల్లంఘించిన ఫలితం

న్యూఢిల్లీ, జూన్ 5 : ఆకాశవాణి ముందు ప్రాంతంలో అమలులో ఉన్న నిషేధపుటుత్తర్వులను ఉల్లంఘించినందుకు జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. బి. వాజ్‌పేయీతో సహా సుమారు 250 మంది పార్టీ కార్యకర్తలను నేడిక్కడ అరెస్టు చేశారు.

ఆకాశవాణిని స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థగా మార్చాలని వీరు కోరుతున్నారు.

అరెస్టయిన వారిలో పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎల్. కె. అద్వాని, భారతీయ జనసంఘం కార్యదర్శి శ్రీ జె. పి. సుధీర్, ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ సభ్యులు శ్రీ ఎం. ఎల్. ఖురానా, శ్రీ అన్వర్ అలీదెహ్లా ప్రభృతులు ఉన్నారు.

అధికార పార్టీకి, వ్యక్తిపూజకు ఆకాశవాణి ప్రచారసాధనమైనందని ఆకాశవాణి భవనానికి జనసంఘం కార్యకర్తలు అంటించిన విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు. ఈ పత్రాన్ని ఆకాశవాణి సెక్షన్ డైరెక్టర్‌కు అందించ ప్రయత్నించారు. ఆకాశవాణి స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థగా లూపొందించాలని చాందా సంఘం చేసినసిఫారసును వెంటనే ఆమోదించాలని ఈ పత్రంలో కోరారు.

శ్రీమతి ఇందిరాగాంధి 1964లో సమాచార, రేడియోశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ శాఖ వివిధ విభాగాలకార్యక్రమాలను, విధానాలను మదింపు చేయడానికి చాందా సంఘాన్ని ఏర్పాటు చేశారు.

నిషేధపుటుత్తర్వులను ఉల్లంఘించడానికి శ్రీ వాజపాయ్ పటేల్‌చౌక్ సమీపంలో పార్టీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ, చాందా సంఘం సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించకపోతే, ఆకాశవాణిని తమ పార్టీ స్వచేరుపరిచేయదని చెప్పారు. పార్టీ ప్రయోజనాలకు రేడియోను కాంగ్రెసు దుర్వినియోగం చేయడం ప్రతిపక్షాలకేగాక, ప్రజలకి అన్యాయం చేయడం అన్నారు.

ప్రతిపక్షాలు చెప్పిన విషయాలనుఆకాశవాణి వక్రభాష్యం చెపుతూందన్నారు.

—:o:—

## ఆర్. టి. సి. బస్సు ఛార్జీల పెంపుదల

విజయవాడ, జూన్ 5: ఈ నెల ఒకటవ తేదీ నుంచి రోడ్డు రవాణా సంస్థ బస్సు ప్రయాణాల ఛార్జీలు లగేజి ఛార్జీలు పెరిగాయి. ఇదివరకు కిలోమీటర్‌కు 3.5 పైసల రేటు వుండేది. ఇప్పుడు 4 పైసలకు పెంచబడ్డది.

ఈ కొత్త రేట్ల ప్రకారం కాకినాడకు ఎక్స్‌ప్రెస్ రేటు రు 9- 80 నుంచి రు 11 లకు పెరిగింది. హైదరాబాద్‌కు రు 11- 20 నుంచి 13—20 లకు పెరిగింది. తిరుపతికి 14నుంచి 16 రూపాయలకు ఛార్జీ పెరిగింది. మద్రాసుకు 22 రూపాయల నుంచి 25 రూపాయలకు పెరిగింది. బందరు ఛార్జీ 40 పైసలు పెరిగింది. గుంటూరుకు 10 పైసలు పెరిగింది. లగేజి 25 కిలోలకు 2 రూపాయల వంతున వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## రాష్ట్రంలో ముఠికివాడల నిర్మూలన బోర్డు ఏర్పాటు

### ముసాయిదా బిల్లు తయారైందని మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు వెల్లడి

మద్రాసు, జూన్ 5 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఠికివాడల నిర్మూలన బోర్డును ఏర్పాటుచేయనున్నదని రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి శ్రీ లక్ష్మణదాసు నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

ఇందునిమిత్తము ముసాయిదా బిల్లు ఈవరకే తయారు చేయబడిందని ఆయన తెలిపారు. అయితే ఈ బిల్లు శాసనసభ వచ్చే సమావేశంలో చేపట్టబడేది లేనిదీ ఆయన చెప్పలేకపోయారు.

ఇందు నిమిత్తమే ముసాయిదా బిల్లు ఈవరకే తయారు చేయబడిందని ఆయన తెలిపారు. అయితే ఈ బిల్లు శాసనసభ వచ్చే సమావేశంలో చేపట్టబడేది లేనిదీ ఆయన చెప్పలేకపోయారు.

మద్రాసులోని ముఠికివాడల నిర్మూలన సాధ్యాసాధ్యాలను ఆయన సందర్శించారు. ముఠికివాడలో ఉండేవారికి పక్కా భవనాలలో నివాసం కల్పించడానికి ఇక్కడ జరుగుతున్న కృషి తమకెంతగానో నచ్చిందని ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖపట్టణంలో ముఠికివాడల సమస్య అత్యంత తీవ్రంగా వున్నదని, శ్రీ లక్ష్మణదాస్ చెప్పారు. విజయవాడలోని భాస్కరరావుపేటలో 2500 గృహాలు నిర్మించి పట్టణంలో ముఠికివాడల నిర్మూలను ప్రయత్నించడం జరుగుతున్నదని, ఈ ప్రాజెక్టుకు 1.2 కోట్ల రూపాయలు ఇచ్చి సహాయపడడానికి హడ్కో సిద్ధమైనదని ఆయన వివరించారు.

పై రెండు పట్టణాలలోని ముఠికివాడల క్రమబద్ధమైన సర్వే జరగక్కు వాటికి నెల్లూరుబిల్లు నరసింహులు కొండదగ్గర పంపింగ్‌స్కీములు ఉపయోగించి దేవాయ ధర్మాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ కె. వి. నరసింహమూర్తి ప్రారంభోత్సవం చేశారు.

## విశాఖ—జగదల్పూర్ మధ్య బస్సు సర్వీసు

### ఆర్. టి. సి. చే నేటి నుంచి ప్రారంభం

ఏలూరు, జూన్ 5 : విశాఖపట్టణం నుంచి జగదల్‌పూర్‌కు రేపటినుంచి ఆర్. టి. సి. సంస్థ ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసును ప్రారంభిస్తోంది. ఈ బస్సు రోజు విడిచి రోజు నడుస్తుంది. ఈ బస్సు ఒరిస్సా, మధ్య ప్రదేశ్‌ల ద్వారా ప్రయాణం చేస్తుంది.

విశాఖ నుంచి బస్సు ఉదయం 6 గంటలకు బయలుదేరి, మధ్యాహ్నం 2- 35 గంటలకు జగదల్‌పూర్ చేరుతుంది. అదే విధంగా జగదల్‌పూర్ నుంచి ఉదయం 6 గంటలకు బయలుదేరి, మధ్యాహ్నం 2—35 గంటలకు విశాఖ చేరుతుంది. విశాఖ, జగదల్‌పూర్‌లకు మధ్య దూరం 3 2 కిలోమీటర్లు. ప్రయాణ ఛార్జీ రు. 14.40.

## కండ్లగుంట గ్రామంలో ఇద్దరు హత్య

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జూన్ 5 : గుంటూరు జిల్లా గురజాల త

# 700 గ్రామాలలో పౌష్టిక ఆహార కార్యక్రమము

## రాష్ట్రంలో పటిష్టంగా అమలు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జూన్ 5 : పిల్లలకు, స్త్రీలకు పౌష్టికాహారం సమకూర్చే కార్యక్రమంలో రాష్ట్రంలో 70 బ్లాకులలో 700 గ్రామాలలో పంచాయితీ రాజ్య శాఖ మంచి అభివృద్ధిని సాధించింది. కేంద్రప్రభుత్వము, సమితి బాలల సంక్షేమ నిధి వంటి అంతర్జాతీయ సంస్థల సహకారంతో ఈ క్రిపి సాధ్యమైంది.

రాష్ట్రంలో మొత్తం 320 బ్లాకులు కలవు. 1965–66లో 20 బ్లాకులలో బ్లాకుకుకూ 10 గ్రామాల చొప్పున ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మెల్లి మెల్లిగా ఈ కార్యక్రమము విస్తృతం చేయబడి ప్పుడు 70 బ్లాకులలో మొత్తము 700 గ్రామాలలో ఇది అమలు జరుగుతోంది. ఈ సంవత్సరం మరో 8 బ్లాకులలోని 80 గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు.

ఈ కార్యక్రమం అతడులునకు ప్రతి సంవత్సరం ఒక్కొక్క బ్లాకునకు రు. 3600 చొప్పున కేంద్రం డబ్బు ఇస్తున్నది. రాష్ట్రప్రభుత్వం బ్లాకునకు రు. 51000 చొప్పున ఖర్చు చేస్తున్నది.

పౌష్టికాహార కార్యక్రమం డైరెక్టరు కువారి వి. తులసమ్మ విశేషరులలో ఈ కార్యక్రమం గురించి వెబుతూ వాల్వన ప్రణాళిక చివరి వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని మొదట నిర్ణయించినప్పటికి ఇది మరో 5 సంవత్సరాలు కొనసాగ వచ్చునని భావిస్తున్నట్లు తెలిపారు.

ప్రోటీన్లు విటమిన్లు గల రక్షిత ఆహారాన్ని తయారు చేసి నీటిని పిల్లలు, స్త్రీలు ఎక్కువగా భుజించేటట్లు చేయటమే ఈ కార్యక్రమం ప్రధాన ఆశయం.

ఈ కార్యక్రమం అమలు జరుగుతున్న 70 బ్లాకులలోనూ 40 బ్లాకులు ఆంధ్ర ప్రాంతంలోను, 30 బ్లాకులు తెలంగాణా ప్రాంతంలోను ఉన్నట్లు కూడా ఆవిడ చెప్పారు. కొత్తగా ఈ కార్యక్రమంలో చేరనున్న 8 బ్లాకులను ఇంకా ఎన్నిక చేయలేదని కూడా ఆవిడ చెప్పారు.

ఈ కార్యక్రమంలో మూడు విభాగాలు ఉంటాయి. ఒకటి ఉత్పత్తి, రెండు విద్యోగం, మూడు శిక్షణ విద్య.

ఈ కార్యక్రమం అమలులో గల విశేషాలను తెల్పుతూ ఆవిడ ఇలా అన్నారు : ప్రతి గ్రామంలోనూ పాఠశాల, లోటలు ఏర్పాటు అవుతాయి. బావులు త్రవ్వటానికి పంపు సెట్లకు విత్తనాలకు, ఎరువులకు, క్రిమి సంహార ఔషధాలకు నిధులు సమకూరుస్తారు. ఈ పరిపాలన్నీ సమితి శిశు సంక్షేమ సంస్థ అందజేస్తున్నది. అయితే ఈ కార్యక్రమం ఏ గ్రామంలో అమలు జరుగుతుందో ఆ గ్రామంవారు రెండు ఎకరాల భూమిని దీనికై ఇవ్వవలసి ఉంటుంది.

విద్యార్థులు తోటనలో శిక్షణ పొంది తోటలలో పనిచేయటానికి కీలుగా పాఠశాలల సమీపంలో తోటలను ఏర్పాటు చేస్తారు. ప్రతిరోజు ఒక గంటసేపు విద్యార్థులు అటూ తోటలలో పనిచేస్తూ వారికి, టొమాటో, కాబేజి, ఉల్లిగంటి కూరగాయలను పండించ వలసి వుంటుంది. పచ్చికాయలను తినటం కూడ విద్యార్థులకు అలవాటు చేయటమేగాక, విద్యార్థులకు మధ్యాహ్నం యిస్తున్న టిఫిన్లలోకి యీ కాయగూరలను వాడుతారు. సి. ఎస్. ఎం. పాడిని 'కేర్' సంస్థ సరఫరా చేస్తున్నాం.

మధ్యాహ్న భోజన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రు 2 లక్షలు ఖర్చు పెడుతున్నది. కేర్ సంస్థ రు 20 లక్షలను యిస్తున్నది.

ప్రతి బ్లాక్ ప్రధాన కార్యాలయంలోనూ 200 పుస్తకాలతో ఒక పోష్టు సేంద్రం వున్నది. ఎన్నిక చేసిన ప్రతి గర్భిణీ స్త్రీకి రోజులు రెండు గుడ్డు, రెండు—అయిదు సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు రోజుకు ఒక గ్రుడ్డుచొప్పున సరఫరా చేయటం యీ కార్యక్రమం లక్ష్యం. ప్రతి కోళ్ళ కేంద్రం పైన బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి అజమాయిషీ చేస్తారు.

30 పుస్తకాలు గల కోళ్ళ కేంద్రాన్ని ప్రతి గ్రామంలోనూ ఏర్పాటు చేశారు. వీటిని మహిళామండలి వారు నిర్వహిస్తారు.

సముద్రతీరాలలో చేపలు పట్టే రంగంలో కార్యక్రమానికై సమితి శిశు సంక్షేమ సంస్థ 16 ఆశ్వశక్తి గల 8 యంత్రాలను సరఫరా చేసింది. వీటితో బోట్ల నిర్మాణం జరిగింది. వీటిలో 3 పడవలు రామాపురంలోనూ, 5 పడవలు దిశావట్టంలోనూ పని చేస్తున్నాయి. జాలరులకు ఉచితంగా యిస్తూనికి ఆపిక్స్ సహకార సంస్థలకు వీటిని అప్పగించటం జరిగింది. అయితే ఈ పడవలను ఉపయోగించి చేపలను పట్టిన జాలరులు తాము పట్టిన చేపలలో సగభాగం యిస్తే, దానికి సమానమైన రొయ్యలను ప్రభుత్వానికి యివ్వవలసి ఉంటుంది. రెండు సంవత్సరాలలో ప్రభుత్వానికి యీ పథకం కింద రు 44000 జరిగాయి.

రాష్ట్రంలోని 39 బ్లాకులలో ఒక పథకం ప్రకారం పప్పు కార్యక్రమం అమలు జరుగుతోంది.

విశాఖపట్నం జిల్లాలోని ఆర్యూలోనూ కృష్ణాజిల్లాలోని నున్నపరంలోనూ పప్పు కార్యక్రమం తరువాతగా నడుస్తున్నది.

మహిళా సంక్షేమ కార్యక్రమం క్రింద బ్లాకులలో గల గ్రామంలోనూ బాలవాడలు ఏర్పాటయినవి. ఈ బాలవాడలలో ఎన్నిక చేయబడిన 30 మంది పిల్లలు గ్రామ లక్ష్మి ఆయా సంరక్షణలో వుంటారు.

ప్రతి గ్రామంలోనూ ఆర్థిక కార్యక్రమాలకై మహిళా మండలులను ఏర్పాటు చేయుదాన్ని ప్రోత్సహిస్తున్నారు. దీనికై ఒక్కొక్క మహిళామండలికి ప్రభుత్వం రు 700 యిస్తుంది.

## సుక్కూరు జైలులో 10 మంది కైదీల కాల్చివేత

సుక్కూర్, పాకిస్తాన్, జూన్ 5 : సుక్కూర్ సెంట్రల్ జైలులో స్వైర విహారం ప్రారంభించిన 10 మంది ఖయిదీలను పోలీసులు మొన్న కాల్చి చంపారు. ఈ సంఘటనలో మరో 31 మంది గాయపడ్డారు.

తమతో మాట్లాడదానికి వచ్చిన అధికారులపై ఖయిదీలు దాడి చేసినప్పుడు పోలీసులు కాల్పులు జరిపారని జైలు అధికారులు చెప్పారు.

ఖయిదీల దాడివల్ల ఒక సూపరింటెండెంట్ సహా అనేకమంది పోలీసులు కూడా గాయపడ్డారని వారు అన్నారు.

జైలులో తమకు మంచి సౌకర్యాలను కల్పించాలని, సింధ్ రాష్ట్రం గవర్నర్ శ్రీ రసూల్‌బక్‌ఖల్వార్ స్వయంగా వచ్చి తమ స్థితిగతులను పరిశీలించి తమ కోర్కెలను నెరవేర్చగలమని హామీ ఇవ్వాలని ఖయిదీలు కోరుతున్నారు.

## మైసూరులో భూగరిష్ఠ పరిమితి బిల్లు

బెంగుళూరు, జూన్ 5: భూగరిష్ఠ పరిమితి బిల్లును జూన్ 19న ప్రారంభమయ్యే శాసనసభ సమావేశంలో ప్రతిపాదించనున్నట్లు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్సు నిన్నటిరోజు తెలియజేశారు. భూగరిష్ఠ పరిమితి మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం నామినేషన్ విషయంగా 10–18 ప్రమాణికుల ఏకరాల లోపు ఉండగలదని అయన చెప్పారు.

విజయవాడలో జై జవాన్ కోలా—కోలా స్టాల్‌కు లెఫ్టినెంట్ కర్నల్ బి. కె. బోస్ ప్రారంభోత్సవం చేసినప్పటి పటో. ఇందులో మృతవీరుడు వందనం భార్య శ్రీమతి సుశీల, కోలా—కోలా డిపో మేనేజర్ శ్రీ పానకాలు కూడా వున్నారు.

# పాక్‌తో స్నేహానికే సదా భారత్ కృషి

## రక్షణ మంత్రి జగ్జీవన్‌రామ్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 5 : పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాల కోసమే భారత్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని రక్షణ మంత్రి జగ్జీవన్ రామ్ నిన్నటిరోజు పేర్కొన్నారు.

ఢిల్లీ జర్నలిస్టు క్లోర్‌గుప్త రచించిన "ఆండర్‌సన్ పేపర్లు—భారత్ పై నిక్సన్ బ్లాక్ మెయిల్" గ్రంథాన్ని రక్షణ మంత్రి విడుదలచేస్తూ భారతదేశం తన సరిహద్దుల పవిత్రతను వరిగా భావిస్తున్నదనీ, వీటిని అతిక్రమించిన వారిని త్రిప్పి కొడుతుందనీ పేర్కొన్నారు.

పాకిస్తాన్, అమెరికాలు ఎంత తిట్ల దోరణిలో మాట్లాడుతున్నప్పటికీ భారతదేశం మంచుకు చక్కని భావన పునర్యోగిస్తుంది. భారతదేశం తన సంప్రదాయాన్ని వదల లేదన్న విషయాన్ని చరిత్రవేత్తలు తెలుసుకుంటారు.

భారతదేశం ఎప్పుడూ తన పొరుగు వారిని భయపెట్టదేదేదు. యుద్ధం తరువాత కూడ ద్వైపాక్షిక చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని పాకిస్తాన్‌కు భారత్ సచ్చపెప్పుతున్నది.

ఉపఖండంలో భారత్, బంగ్లాదేశ్ పాకిస్తాన్‌లు కలసిమెలసి ఉంటూ విదేశీ దురాక్రమణ దారులకు బుద్ధి చెప్పాలనే భారత్ కోరుతున్నది. అయితే మధ్యవర్తిత్వం వహించే మూడవ పక్షం వారికి యిది నచ్చదు అని శ్రీ రామ్ అన్నారు.

## నర మాంస భక్షణ వార్త

### ఒరిస్సా ప్రభుత్వ ఖండన

భువనేశ్వర్, జూన్ 5 : ఒరిస్సాలోని చాందబాలి ప్రాంతంలో ఆహారం దొరకక పోవటం అనే గ్రామంలో ఒక స్త్రీ మానవ మృత కళేబరంలోని మాంసాన్ని తింటున్న దన్న వార్తను రాష్ట్ర ప్రభుత్వము ఒక పత్రికా ప్రకటనలో నిన్న ఖండించింది.

ఈ వార్తపై చాందబలి తహసిల్దార్ మే 29, 30 తేదీలలో దర్యాప్తు జరిపారని, ఈ వార్త నిరాధారమని, తప్పు అని ఆయన నివేదిక పంపారని కూడా ప్రభుత్వం ప్రకటించింది.

తహసిల్దారు ఆ ప్రాంతానికి వెళ్లి వాకబు చేయగా ఈ క్రింది అంశాలు తెలిసినవి :

మనాటున్‌బీబీ అనే 40 సంవత్సరాల వయస్సుగల ఒక ముస్లిం యువతి గత అయిదు సంవత్సరాలుగా పిచ్చి పట్టి తిరుగుతున్నది. ఆమె యూచనతో జీవిస్తున్నది. పరిస్థితి లేని కారణంగా ఆమె శ్మశానం నుంచి చిరిగిపోయిన చీరలు, పగిలిపోయిన కుండలు తెచ్చి వాడుకుంటున్నది.

కొన్ని నెలల క్రితం ఆమె ఒక పసివాని మృతదేహాన్ని తెచ్చి రాత్రి ప్రక్కన ఆట్టి పెట్టింది. అంత గ్రామంలో పిల్లలు, స్త్రీలు కలసి ఆమె వెంట పడగా ఆమె పారిపోతూ పసిపిల్లవాని శవాన్ని ఎక్కడో పడేసింది.

కాగా మోహో గ్రామంలో మటుకు ఆ స్త్రీ పసివాని మృతకళేబరంలోని మాంసాన్ని తిన్నదన్న వదంతి బయలుదేరింది. అయితే ఆమె తింటుండగా వినరా చూడ లేదు అని ప్రభుత్వ ప్రకటనలో తెలిపారు.

పిచ్చి స్త్రీ గురించి ప్రభుత్వం మరి కొన్ని వివరాలు ఇస్తూ ఆమెకు వివాహమైందనీ, ముగ్గురు కూతుళ్లు ఉన్నారని తెలిపారు. ఆమెకు పిచ్చి పట్టగానే 5 సంవత్సరాల క్రితం భర్త ఆమెను వదలి వెళ్లిపోయి బాలసోర్‌లో ఎక్కడో పిల్లలతో ఉంటున్నాడని కూడా తెలిసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది.

## ఇండోర్ ఉపఎన్నిక

### 25 శాతం మేరకే వోట్లు పోలు

ఇండోర్, జూన్ 5 : ఇండోర్—దేవాస్ పార్లమెంటరీ నియోజక వర్గంలో పోలింగ్ నిన్న ప్రశాంతంగా జరిగింది. 25 శాతం మంది వోటర్లు వోటింగ్ పాల్గొని వినియోగించుకున్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేతి లోక్‌సభ స్థానానికి రాజీనామా చేసిన దరిమిలా ఇండోర్—దేవాస్ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది.

నగరంలో పోలింగ్‌లో ఇంత తక్కువ మంది వోటర్లు పాల్గొనడం, స్వాతంత్ర్యానంతరం ఇదే మొదటిసారి అని అంటున్నారు. అయితే వడగాడ్పులు దీనికి కారణమని కొందరు నాయకులు భావిస్తున్నారు.

ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామ్ సింగ్‌వర్మకు, రాష్ట్ర ఎ. ఎస్. టి. యు. సి. నాయకుడు శ్రీ కల్యాణ్‌జైన్‌కు మధ్య ప్రధానంగా పోటీ వున్నది. మరో ఇద్దరు ఇండిపెండెంట్లు కూడా రంగంలో వున్నారు.

# పన్నుల నిబంధనల్లో తరచుగా మార్పులు

## కేంద్ర ఆర్థికశాఖ సదస్సులో ప్రముఖుల విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 5 : పన్నుల నిబంధనలలో అడపా దడపా మార్పులు చేయటం వలను, పలు రకాల పన్నుల విధింపు వలనూ పన్నుల వసూలు కష్టతరమవుతున్నదనీ, అనేక ఇబ్బందులు కలుగుతున్నవనీ, కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖ వారు ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సులో గట్టి అభిప్రాయం వ్యక్తమైంది. పారిశ్రామికులు, వర్తకులు, వ్యాపారులు పన్నుల పద్ధతి పైన సమీక్షకు ఈ సదస్సును ఏర్పాటు చేశారు.

దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ ఆర్థికవేత్తలు ఈ సదస్సులో పాల్గొన్నారు. పన్నుల పద్ధతిని సూక్ష్మీకరించాలనీ, ఆజమాయిషీ సడలింపు చేయాలనీ వీరు భావించారు.

నిన్నటితో ముగిసిన ఈ సదస్సుకు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ అధ్యక్షత వహించారు. కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి శ్రీ గణేష్, ఆర్థిక శాఖ ఉప మంత్రి శ్రీమతి సుశీలాలోహాటగీ, పరిశ్రమల సంఘం అధ్యక్షులు శ్రీ చక్రవర్తి, శ్రీ మహిపాల్ ప్రభృతులు పాల్గొన్నారు.

## రాయ్‌పూర్, బస్తర్ జిల్లాలలో ప్రధాని పర్యటన

రాయ్‌పూర్, జూన్ 5 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మధ్యప్రదేశ్‌లోని రాయ్‌పూర్, బస్తర్ జిల్లాలలో రెండు రోజుల పాటు పర్యటించేందుకై నేడు యిక్కడకు వస్తున్నారు.

రాయ్‌పూర్, దుర్గ్ జిల్లాలలో మూడు లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కలుగచేసే మహానది రిజర్వాయర్ ప్రాజెక్టుకు ప్రధాని శేవు శంకుస్థాపన చేస్తారు. రాయ్‌పూర్ రాష్ట్ర కాంగ్రెస్ సంఘం సమావేశంలో ప్రసంగిస్తారు.

## లంచం తీసుకొంటున్న మేజర్ పట్టివేత

మద్రాసు, జూన్ 5 : ఒక అభ్యర్థి నుంచి లంచం తీసుకుంటున్న మేజర్ హోదాగల రిక్రూటింగ్ అధికారిని కేంద్ర హోదాలో ఉన్నవారు పట్టుకున్నారు.

ఆ అభ్యర్థిని సైన్యంలో చేర్చుకునేందుకు 200 రూపాయలు లంచం తీసుకుంటుండగా మేజర్‌ను పట్టి వేయడం జరిగింది.

# మందుల పరిశ్రమలో మెడికల్ రిప్రజెంటేటివ్‌ల కీలకపాత్ర

## విజయవాడలో అఖిల భారత ఫెడరేషన్ సభలను ప్రారంభిస్తూ డా. రామనాథ్ వివరణ

విజయవాడ, జూన్ 5 : సుమారు 300 కోట్ల రూపాయలతో సాగుతున్న మందుల పరిశ్రమకు అన్ని విధాలా ఆమ్మకాల ప్రతినిధి అనేవాడు వెన్నుముకలాంటివాడు. అటు పరిశ్రమకు, ఇటు వ్యాపారికి వైద్యునికి, ప్రజలకూ మధ్య వంతెన వంటి ఈ మెడికల్ రిప్రెజెంటేటివ్‌లు వైద్య శాస్త్రం ఎప్పటికప్పుడు మన్నన్న శాస్త్రపరిశోధనలను తెలుసుకొంటూ ఉండాలి అని నిన్న సాయంకాలం అఖిలభారత మెడికల్ రిప్రెజెంటేటివ్‌ల ఫెడరేషన్ 8వ వార్షిక సమావేశాలను స్థానిక మెడికల్ అసోసియేషన్ హాలులో ప్రారంభిస్తూ వైద్య శాఖ అదనపు డైరెక్టర్ డా. డి. రామనాథ్ హితవు చెప్పారు.

పరిశ్రమ గల ఉద్యోగ స్థితిగతుల భద్రతకు సంబంధించిన అంశాలను పరిశ్రమలోని ప్రతినిధులు, ఉద్యోగుల ప్రతినిధులు మెడికల్ రిప్రజెంటేటివ్‌ల ప్రతినిధులు కలసి కూర్చుని యోచించి నిర్ణయించుకోవలసి వుంటుంది అని ఆయన సూచించారు. ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ గంగూలీ అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ రిప్రజెంటేటివ్‌ల సంఘ అధ్యక్షులు శ్రీ కె. కస్తూరి స్వాగతం పలుకుతూ కార్మికుల సాధక బాధకాలు సమస్యలను పరిష్కరించవలసిన అవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశాలను ప్రారంభించవలసిన ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖామాత్యులు శ్రీ ఇబ్రహీం ఆలీ అన్వారీ కారణాంతరాలచే హాజరు కాలేకపోయినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ మెడికల్ రిప్రజెంటేటివ్‌లు కొరుకున్న పట్టుదలతో ఐక్యత ఐఎంఎల సిద్ధాంతంలో కేంద్ర కార్మిక మంత్రి శ్రీ భాదిల్కర్ చేసిన ప్రకటన ద్వారా త్వరలోనే సఫలీకృతం కాగల దన్న ఆకాంక్షను వెలిబుచ్చారు. మందుల కంపెనీల అమ్మకాల ప్రతినిధులైన మీరూ వైద్యశాస్త్ర పరిశోధనలతో తగు సంబంధం పెట్టుకోవాలని ఆయన సూచించారు.

సందేశాలను శ్రీ పి. ఎస్. మూర్తి పంపారు. దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ రిప్రజెంటేటివ్‌ల సంఘాలనుంచి వందమందికి పైగా హాజరవుతున్న ఈ సమావేశంలో ఫెడరేషన్ యొక్క సావనీర్‌ను విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. నాగభూషణం ఆవిష్కరిస్తూ సావనీర్‌ల ప్రకటనలవల్ల ఆయా రంగంలోని సమస్యలను ఇతర వివరాలను విపులంగా తెలుసుకోగల అవకాశం ఉన్నది అని పేర్కొన్నారు. సావనీర్ కమిటీ చైర్మన్ శ్రీ సి. వి. చలం సావనీర్ తయారీలో ఎదుర్కొన్న కష్టాలను వివరించారు. శ్రీ సీతారామయ్య వందన సమర్పణ చేశారు.

## 9 బస్తాల ఉప్పుడు రవ్వ పట్టివేత

బందరు, జూన్ 5 : సు 29 రాత్రి ఆనుమతి లేకుండా రవాణా కాబడుతున్న 9 బస్తాల ఉప్పుడు బియ్యం రవ్వను కృష్ణా జాతీయ పద్ధ చెక్‌పోస్టులోని ప్రొహిబిషన్ డ్యూటీ తహసీల్దారు శ్రీ జి. వెంకటరాజు తమ సిబ్బంది సహాయంతో పట్టుకున్నారు. ఈ సరుకును, సరుకు చేరవేస్తున్న లారీని ముగ్గురు వ్యక్తులను తదేవ్లి పోలీసు స్టేషనుకు అప్పగించినట్లు శ్రీ వెంకటరాజు ఇక్కడ తెలిపారు. స్వ.వి.

## విజయవాడలో వానజల్లు

విజయవాడ, జూన్ 5 : నిన్న పగలంతా నందిపోయిన 110 డిగ్రీల ఎండ తరువాత సాయంకాలం 5 గంటల ప్రాంతంలో నగరంలో తీవ్రమైన గాలి దుమారం చెలరేగి పలు ప్రాంతాలలో వాన జల్లులు పడ్డాయి. ఈ జల్లులతో భూమి పూర్తిగా తడవకపోగా ఉక్కపోత ప్రారంభమైంది. నగరంలో గత మూడు దినాలుగా ఎండలు హెచ్చు ముఖం పట్టాయి.

# ఆకాశవాణి

తెలుగులో వార్తలు : ఉ. 7.05 మ. 12.30 సా. 7.05

ఆంగ్లంలో వార్తలు : ఉ.7.02. 8.10, 9.02 మ. 2.00. సా. 6.00 రా. 9.00.

## బుధవారం జూన్ 7

### హైదరాబాద్—ఎ

405.4 మీటర్లు

ఉ:—6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్యసంగీతం 7.15 లలిత్ పద్మ 7.45 వాద్యసంగీతం 8.20 వయోలిన్

మ:—12.05 పి. విశ్వనాథం పిల్లి 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రగీతి 1.30 మహిళామజాజం

సా:—5.30 విజయవాడ వార్తలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.00 ఆనగఆనగ 7.15 ఇల్లాలికి 7.30 చిత్రగీతి 7.45 శత్రువు 8.15 లలిత్ పద్మ 9.15 ఇతర ప్రాంత సంగీతం 10.00 మళ్ళీ విరహం 10.30 ప్రసారనమాప్తి.

### హైదరాబాద్—బి

217.4 మీటర్లు

ఉ:—6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లాతేరేనాం 7.05 హిందూస్థానీ సంగీతం 7.20 తరుణతరంగిణి 7.35 ఫిల్మ్‌గానే 8.10 కర్ణాటక సంగీతం 8.25 చిత్ర

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. నాగభూషణం ఆవిష్కరిస్తూ సావనీర్‌ల ప్రకటనలవల్ల ఆయా రంగంలోని సమస్యలను ఇతర వివరాలను విపులంగా తెలుసుకోగల అవకాశం ఉన్నది అని పేర్కొన్నారు. సావనీర్ కమిటీ చైర్మన్ శ్రీ సి. వి. చలం సావనీర్ తయారీలో ఎదుర్కొన్న కష్టాలను వివరించారు. శ్రీ సీతారామయ్య వందన సమర్పణ చేశారు.

సీమ 9.00 ఫిల్మ్‌గానే

మ:—2.00 స్వరమంజరి 2.20 ఫిల్మ్‌గానే 2.30 శాస్త్రీయ సంగీత

సా:—5.30 హిందూస్థానీ సంగీతం 5.45 ఫిల్మ్‌గానే 6.10 ఉర్దూలో కవితల కార్యక్రమం 6.40 జర 7.05 పాశ్చాత్య సంగీతం 7.20 పల్లెటూరు 8.35 సుగంధంగీత్ 9.00 తరంగ్ 9.30 బనవరతీరాజగురు 10.30 ప్రసారనమాప్తి

### విజయవాడ

357.1 మీటర్లు

ఉ:—5.55 వందేమాతరం 6.04 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 ప్రపోద గేయాలు 7.15 వీణ 8.20 హైదరాబాద్ వార్తలు

మ:—11.45 చిత్రతరంగిణి 12.05 వీణ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పదిపదంబులు 1.20 చిత్రతరంగిణి 1.30 మహిళామజాజం 2.10 చిత్రతరంగిణి

సా:—5.30 ఉప్పలపాటి శ్రీనారాయణ 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 లలిత సంగీతం 6.30 జానపదగేయాలు 6.45 తెలుగుబాట 7.15 వందేమాతరం 7.45 శత్రువు 8.15 యువభారతి 9.45 సుబ్రహ్మణ్యశర్మ 10.00 ఉప్పలపాటి శ్రీనారాయణ 10.30 ప్రసారనమాప్తి

### మద్రాస్—ఎ

416.7 మీటర్లు

ఉ:—5.55 వందేమాతరం 6.35 సంగీతామృతం 7.00 ఎస్. పాలగోల్ 7.25 సంగీతమంజరి 7.45 నాత్రం 9.04 చిత్రగానం

మ:—12.00 ప్రత్యేక కార్యక్రమాలు 12.04 వీణ 12.50 ఎమ్. ఎల్. శ్రీకాంత్ 1.04 స్త్రీలకు 1.30 వీణ 2.10 పిల్లలకు

సా:—5.00 ప్రకటనలు 5.04 టి. వి. కుప్పుస్వామి 5.30 కార్మికుల కార్యక్రమము 6.30 వాద్యసంగీతం 6.45 నేటి సమస్యలు 6.55 చిత్రగానం 7.25 నాడోడిక్కాట్ 8.04 నాటిక 8.30 టి. వి. కుప్పుస్వామి 9.15 ఎస్. వెంకట్ 9.45 సీరియల్ నాటిక 10.00 విరుందిక్కేట్టవై 11.04 ప్రసారనమాప్తి


అంతేలకు అవకాశం యివ్వండి 1971 వ ఏడాది

మా కార్యక్రమము

| | | |
|---|---|---|
| మేము | మా డిపాజిట్లను రు. 51.90 కోటలకు పైగా<br>రు. 167.74 కోట్ల నుండి రు. 219.64 కోట్లకు పెంచినాము | +30.9% |
| మేము | మా అడ్వాన్సులను రు. 27.34 కోట్లకు పైగా<br>రు. 122.82 కోట్ల నుండి రు. 150.16 కోట్లకు పెంచినాము | +22.3% |
| మేము | మా డిపాజిట్ అకౌంట్సును 3,63,824 కు<br>18,44,134 నుండి 22,07,958 లకు పెంచినాము | +19.7% |
| మేము | మా ఋణముల ఖాతాలను 91,224 కి పైగా<br>3,71,555 నుండి 4,62,779 కు పెంచినాము | +24.5% |

మా అడ్వాన్సులు

| | 1970 డిసెంబరు<br>అరుకు ఖాతాల సంఖ్య | మొత్తం | 1971 డిసెంబరు<br>అరుకు ఖాతాల సంఖ్య | మొత్తం |
|---|---|---|---|---|
| వ్యవసాయమునకు | 98,627 | రు. 17.32 కోట్లు | 1,27,029 | రు. 19.76 కోట్లు |
| అభివృద్ధి పరిశ్రమలకు | 9,354 | రు. 17.07 కోట్లు | 9,696 | రు. 17.91 కోట్లు |
| రవాణా నిర్వాహకులకు (లారీలు, బస్సులు, రిక్షాలు) | 3,437 | రు. 4.98 కోట్లు | 3,837 | రు. 4.86 కోట్లు |
| చిల్లర వర్తకమునకు | 26,813 | రు. 7.15 కోట్లు | 28,378 | రు. 8.08 కోట్లు |

ప్రధాన పద్దులలోగల సెక్టర్లకు అడ్వాన్సులు అనగా వ్యవసాయం, అభివృద్ధి పరిశ్రమలు, రవాణా మరియు చిల్లరవర్తకానికి 31–12–1971 నాటికు రు. 150.16 కోట్లలో రు. 64.64 కోట్లు (అనగా మొత్తం అడ్వాన్సులలో 43%)

తేదీ 31.12.1971 నాటికి బ్రాంచీల సంఖ్య : 507

| గ్రామీణ ప్రాంతములలో గల బ్రాంచీలు | సెమీ పట్టణపు ప్రాంతములలో గల బ్రాంచీలు | పట్టణ మరియు నగర ప్రాంతములలో గల బ్రాంచీలు | మొత్తము |
|---|---|---|---|
| 182 | 178 | 147 | 507 |

1971 లో ప్రారంభించిన బ్రాంచీల సంఖ్య : 46

| | | | |
|---|---|---|---|
| [illegible] | 17 | 10 | [illegible] |

1970 లో [illegible] స్థలములలో బ్రాంచీలు మరియు మా బ్యాంకునకు మాత్రమే
1971 లో 210 స్థలములలో బ్రాంచీలు మరియు మా బ్యాంకునకు మాత్రమే

ప్రతి బ్యాంకింగు అవసరమునకు ప్రజల స్వకీయమైన బ్యాంకు

సిండికేట్ బ్యాంక్

హెచ్. ఎ. మనోహర్. వైస్ ఛైర్మన్ వి. వి. పాయ్

ఎ.ఐ.సి.సి సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు డా. శర్మ, ప్రధానమంత్రి శ్రీమతి గాంధి

# "భారత ఉపఖండంలోని ప్రజల సంబంధాలు పటిష్ఠం కావాలి"

## ఇథియోపియా, పాకిస్తాన్‌ల విజ్ఞప్తి : హెయిలీ సెలాసీతో భుట్టో చర్చలు

అడిస్‌అబాబా, జూన్ 5 : భారత ఉపఖండంలోని ప్రజల మధ్య సంబంధాలు పటిష్ఠం కావాలని ఇథియోపియా, పాకిస్తాన్‌లు నిన్న విజ్ఞప్తి చేశాయి.

పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో, ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ పరిపాలన విషయంగా సంయుక్త ప్రకటనలో పై విషయం తెలియజేయబడింది.

శ్రీ భుట్టో, ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాసీలు భారత ఉపఖండంలోని పరిణామాలను పర్యాలోచనం కావించారని, ద్వైపాక్షిక సంబంధాలు సరిచేసి కూడా చర్చించారని ప్రకటనలో పేర్కొన్నారు.

భారత ఉపఖండంలోని ప్రజల మధ్య సంబంధాలు పటిష్ఠం కావడం అవసరమని చక్రవర్తి నొక్కి చెప్పారని, పాక్ అధ్యక్షుడు భుట్టో, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిలు మధ్య ఈ నెలాఖరులో జరుగబోయే అధికారిక సమావేశం ఏ ప్రదేశం కానప్పటికీ ఆకాంక్షను వ్యక్తం చేశారని ప్రకటనలో వివరించారు.

## కోంటుమ్ వద్ద భీషణ పోరాటం

### వర్షాల మూలంగా అమెరికా విమానదాడులకు అంతరాయం

సైగాన్, జూన్ 5 : వూమ్పై పట్టణం చుట్టుపక్కల కోంటుమ్ నగరం పరిసరాలలో నిన్న రాత్రి పెద్ద ఎత్తు పోరాటం సాగుతున్నట్లు సైగాన్ ప్రతినిధి ఇచ్చిన తెలియజేశారు. పరిస్థితి తీరులో వర్షాలు కురుస్తున్నప్పటికీ అమెరికా సమాన దాడుల సంఖ్య దాదాపు మునుపటి అగ్రస్థానంలో ఉంది.

మొన్న ఉదయం 162 సార్లు మార్గమధ్యే బాంబులు విమానాలు దాడి చేశాయని సైగాన్ ప్రతినిధి చెప్పారు.

పరిస్థితులలో రెండు నెలల క్రితం యుద్ధం తిరిగి ప్రారంభమైన తర్వాత ఇంత తక్కువగా అమెరికా సమాన దాడులు జరగటం ఇదే మొదటిసారి.

## బీహార్‌లో వడగాడ్పు మృతుల సంఖ్య

### 338 కి పెరుగుదల

పాట్నా, జూన్ 5 : వడగాడ్పుల ఎత్తున బాధితులు నిన్నటి రోజులో 14 మంది పెరగడంతో మృతుల సంఖ్య 338 కి పెరిగింది. వీరిలో బీహార్‌లో సమస్యాత్మకమైనదిగా ప్రాంతాలు పోలీసువారి సంఖ్య 338 కి పెరిగింది.

## వివాహం

విజయవాడ సర్కిల్ సి. డబ్ల్యు. డి. సూపరింటెండెంట్ ఇంజన

## గంటల పంచాంగం

శ్రీపరీధావి సం. నిజ వైశాఖ బ. నవమి
1972 వ సం. జూన్ 6 మంగళవారం
సంగ: బ. నవమి ఉ. 12.09, ఉత్తరభాద్ర ఉ. 11.04, వర్జ్యం: ఉ. 9.32 మొదలు 11.02 వరకు.

1972 వ సం. జూన్ 7 బుధవారం
బుధ: బ. దశమి: ఉ. 9.28, రేవతి ఉ. 9.06. వర్జ్యం: ఉ. 10.05 మొదల 11.33 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకులేయవి యొకరించిన
నరవర యుత్రియము తన సమంబుమకు దా
నొరులకు నని పేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ పరీధావి సం. నిజ వైశాఖ బ. నవమి
మంగళవారం

## రాష్ట్రాల బాధ్యతలు

—:o:—

నాలుగు ప్రణాళికలు అమలు జరిగినా, అవి రాష్ట్రాలలో ద్రవ్యాధారాల వనరులను అభివృద్ధి చేయలేకపోయినాయి. ఏ ప్రణాళికను ఆ ప్రణాళికకే అవసరమైన పెట్టబడులను ప్రోగుచేసుకొనడం కృత్యవస్థ అయిపోతున్నది. ఇప్పుడు ఐదవ ప్రణాళిక కు ద్రవ్యాధారాల విషయం ఆలోచనకు వస్తున్నప్పుడు, ఈ అవస్థ అవస్థగానే ఉండి అనేక రకాల సిద్ధాంతాలకు ప్రతిపాదనలకు సంకోచాలకు దారితీస్తున్నవి. మొన్న జరిగిన జాతీయ అభివృద్ధి మండలి చర్చలలో ఏమి జరిగిందో అందులో పాల్గొన్న ముఖ్యమంత్రులను ఇంకా ఇతరులను తప్ప మరెవ్వరికి ఏమీ ఎక్కువగా తెలియదు. ఆ సమావేశంలో పాల్గొన్న ఒక రాష్ట్రం ముఖ్యమంత్రి చెప్పిన దానినిబట్టి, ఆ ఐదవ ప్రణాళిక ధ్యేయాలను అంతా అంగీకరించారు గాని, ద్రవ్యాధారాల దగ్గరనే, చప్పబడ్డారన్నట్లు చెప్పినట్లు చెప్పబడుతున్నది. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్స్, బెంగుళూరులో చెప్పిన దానినిబట్టి మైసూరు వైఖరి విదితం అవుతున్నది.

మైసూరు వారు రాష్ట్ర ప్రణాళికలు రెండు భాగాలుగా ఉండాలని(1)అందులో ఒక భాగం ప్రాతిపదిక పౌకర్యాలను సమకూర్చే కార్యక్రమాలకు సంబంధించినది గాను రెండవది ఉత్పత్తి ప్రాతిపదికమైన పెట్టుబడులకు సంబంధించినది గానూ ఉండాలని, ఆ జాతీయాభివృద్ధి మండలిలోవాదించినట్లు చెప్పి ఉన్నారు. ఇచ్చట ద్రవ్యాధారాల విషయం వచ్చినప్పుడు మొదటి భాగం కార్యక్రమాలకు కేంద్రం గ్రాంటులు సబ్సిడీలు ఇవ్వడము, రెండవ భాగం కార్యక్రమాలకు అప్పులు సమకూర్చడం వంటి సూచనలు వారు చేసి వున్నట్లు కూడా శ్రీ అర్స్ వ్యక్తం చేశారు.

తక్కిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఏమి సూచనలు ఏమి ప్రతిపాదనలు చేశారో తెలియదు కాని ప్రణాళికకు కావలసిన అదనపు ద్రవ్యాధారాల విషయంలో రాష్ట్రాల బాధ్యతలలో కేంద్రం కూడా పాలుపంచుకోవాలని రాష్ట్రాలే ఎక్కువగా ఆ పనిని చేసుగల మనుకోవడం తగదు అన్న ధోరణిని, హైదరాబాదులో పత్రికా విలేకరుల గోష్ఠిలో వ్యక్తంచేశారు. ఇప్పుడు ఈ జాతీయ అభివృద్ధి మండలి దర్బార్ తీరును గురించి ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు చెప్పిన అంశం శేషంలో సారభూతమైన తేడానేదు. ఒకరు కుండ పగుల గొట్టినట్లు చెబితే ఇంకొకరు కొంచెం ద్రావిడ ప్రాణాయామంగా చెప్పడం జరుగుతున్నది. అంతే తేడా. ఏతావాతా ఇక్కడ తేలుతున్న విషయం ఏమంటే, ధ్యేయ పత్రంలో రాష్ట్రాలు ప్రోగుచేసుకోవలసి ఉన్నట్లుగా చెప్పబడిన 2500 కోట్ల రూపాయల లదనపు ద్రవ్యాధారాలను సమకూర్చుకొనే స్థితి రాష్ట్రాలకు లేదు. ఆ లేదను విషయాన్ని ముక్కుకు సూటిగా గాక, భంగ్యంతరంగా చెబుతున్నాయి.

నాలుగవ ప్రణాళిక కాలంలో ఈ రాష్ట్రాలలో కొన్ని రాష్ట్రాలు చాలావరకు వోవర్ డ్రాఫ్ట్ల మీదనే బళ్లునడిపించి ఉన్నాయి. అది ఇంకో సమస్య అయికూర్చున్నది. దానిని పరిష్కారం చెయ్యడానికి అనేకమైన ఆలోచనలు సమాలోచనలు జరుగుతున్నాయి. ఈ ఒక్క విషయంపల్లనే ఇంతవరకు అమలు జరిగిన ప్రణాళికలు, రాష్ట్రాలలో తగిన ద్రవ్యాధారాలను ఉత్పత్తి చేసేందుకు ఉపయోగపడలేదని చెప్పడానికి సరిపోతున్నది. ఇంకా ఇప్పుడు వస్తూత్పత్తి పద్ధతికి తక్కువ ప్రాధాన్యమున్నూ పంపిణీ పద్ధతికి ఎక్కువ ప్రాధాన్యమున్నూ ఇస్తూ ఉండటంవల్ల ద్రవ్యాధారాల ఉత్పాదనల మీద ఇది ఎట్లా పనిచేస్తుందో చూడవలసి ఉంటుంది.

అయినా ఈ అదనపు ద్రవ్యాధారాల తతంగం విషయం ముందు 1973లో అయిదవ పంచవర్ష ప్రణాళిక నికరం అయినప్పుడు చూచుకోవలసిన విషయం గనుక ఇప్పుడు స్పష్టంగా ఏమీ చెప్పడానికి లేదనేవాదం నందోరాజా భవిష్యత్తు అన్న పద్ధతికి చెందినవాదం. ఎందుచేతనంటే రాష్ట్రాలకు ఇప్పుడు 1972 జూన్ నెలలో లేనిశక్తి యుక్తులు 1973 అగస్టు నాటికి హటాత్తుగా ఆకాశంనుంచి వూడిపడవు. అందువల్లనే ఇప్పటినుంచి ఆ విషయాన్ని గురించి సాకల్యంగా ఆలోచించుకోవలసి ఉంటుంది.

ఐదవ ప్రణాళికకు రూపకల్పన సందర్భంలో అనేకరకాల విషయాలను గురించి ఆలోచిస్తున్నారు గాని, జరిగిన 4 ప్రణాళికలవల్ల సాధించలేకపోయిన విషయాలను గురించి ఆలోచిస్తున్నజాడ కన్పించడంలేదు. ఈ జరిగిన 4 ప్రణాళికలలో రాష్ట్రాలకు రాష్ట్రాలకు, కేంద్రానికి కేంద్రము పన్ను వేశారు. కేంద్రం వేసిన పన్నులు చాలాసందర్భాలలో ఏ ప్రణాళికకు ఆ ప్రణాళికలో పన్నులద్వారా సమకూర్చుకొందామని పెట్టుకున్న లక్ష్యాలకు మించే సమకూర్చుకుంటూరావడం జరిగింది. అయితే దేశ ఆర్థికస్థితి ఇంకా తిన్నని దారిలో పడటంగాని, రాష్ట్రాలలో చిక్కులు లేని, దినదిన గండాలను ఎదుర్కొనవలసిన అవసరం లేని ఆర్థిక వ్యవస్థిలో ఏర్పడలేదు. ఈ లోపం యొక్క కారణాలను సక్రమముగా విచారించుకొని వానిని గుర్తించి పరిష్కారంచేసుకొనకుండా ఎన్ని ప్రణాళికలు ఎంత ముందుకు పోదామని ప్రయత్నించిన, ఆ ప్రతి ప్రయత్నము కొన్ని సమస్యలనే స్పష్టిస్తుంది కాని పరిస్థితిని సానుకూల పరచదు.

## శరావతి పై చెన్నబసప్ప వ్యాఖ్య

వీరేంద్రపాటిల్ నిశిత విమర్శ

బెంగుళూరు, జూన్ 5: శరావతి జలవిద్యుత్ ప్రాజెక్టు టర్బయిన్లకు నీరు సరఫరా చేసే సిమెంటు తూములు నాసికరంగా నిర్మించబడినవంటూ రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ చెన్న బసప్ప చేసిన ఆరోపణ అత్యంత అసంబద్ధమైనదని, రాజకీయోద్దేశ్య ప్రేరితమైనదనీ మైసూరు మాజీ ముఖ్యమంత్రి సంస్థా పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వీరేంద్రపాటిల్ నిన్న ఇక్కడ చెప్పాడు.

పని నాసికరంగా జరిగడానికి బాధ్యులెవరో నిర్ణయించకుండా మునుపటి ప్రభుత్వం పాటిల్ మంత్రివర్గం నిన్న తప్పు పట్టడానికి ఆయన ప్రత్యేక విలేకరుల సమావేశంలో ఆయన ప్రకటన వ్యక్తం చేస్తున్నదని శ్రీ పాటిల్ విమర్శించారు.

# 'రైతు ప్రతినిధులను సంప్రదించిన తర్వాతే భూసంస్కరణల చట్టం చేయాలి'

## పశ్చిమగోదావరి జిల్లా రైతు మహాసభ అభ్యర్థన: రైతు జీవితానికి హామీలేకుండా సంస్కరణలు తలపెట్టడం అనుచితమని పలువురి విమర్శ

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జూన్ 5: ముందుగా అసంబద్ధమైన రైతు ప్రతినిధులను సంప్రదించి, వారిసలహాలను తెలిసికొని, తరువాతనే భూసంస్కరణల విషయమైన చట్టం శాసన సభలో ప్రవేశ పెట్టవలసిందిగా మొన్న 4వ తేదీ మధ్యాహ్నం తాడేపల్లిగూడెంలో, టవున్ హాలులో జరిగిన, జిల్లా రైతుమహాసభవారు ఏకగ్రీవంగా తీర్మానించారు. సభకు శ్రీ దంతులూరి రామరాజు అధ్యక్షత వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి సుమారు 400 మంది రైతులు హాజరయ్యారు.

ఈ సమావేశానికి శాసన సభ్యులు శ్రీ కలిదిండి విజయనరసింహరాజు శ్రీ గొట్టుముక్కల వెంకన్న, శ్రీ సాలి వెంకట్రావు, శ్రీ ఈలి ఆంజనేయులు, మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ దాట్ల బలరామరాజు ఇంకా శ్రీ వి.వి.ఆర్, పార్థసారథి, శ్రీ వి. వి. గోపాలకృష్ణయ్య, శ్రీ గారపాటి కృష్ణమూర్తి, శ్రీ మాగంటి భూపతిరావు, శ్రీ దంతులూరి రామరాజు, తదితర రైతు ప్రముఖులు కూడా హాజరయ్యారు.

వీరికి భూములిచ్చే రేటుతో రైతును, కూలీలను వేరుచేసే విధానాన్ని ప్రభుత్వం అవలంబిస్తోందని, దేశాభ్యున్నతికి కృషిచేసే కాంగ్రెసు, తెస్తున్న భూసంస్కరణల వంటి మార్పులు రైతు జీవితాన్ని దెబ్బతీస్తున్నాయని శ్రీ బాదర్వాడ అచ్యుతరాజ (గుండుగొలను) అన్నారు. ప్రజల పక్ష నుండి బలవంతంగా ధాన్యం తీసుకునే విధానాన్ని మానేసి రైతు సంఘాలతో సంప్రదించి, ఆ తర్వాతనే వారి నష్టాన్ని భరించే పరిస్థితిలో ప్రభుత్వం ధాన్య సేకరణ చేయాలి అని కూడా అన్నారు.

కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ వి. వి. ఆర్. పార్థసారథి మాట్లాడుతూ, రైతు సమస్యలను, ప్రజల, ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకుగాను ఒక పత్రికను ప్రారంభించాలని, రానున్న భూసంస్కరణల విషయంలో వాస్తవిక దృక్పథం కల్గి పనిచేసేలా శాసన సభ్యులందరిపైన ఒత్తిడి తేవాలని, మిగతా జిల్లాల రైతు సంఘాలతో సంబంధ బాంధవ్యాలు ఏర్పరచుకోవాలని సూచించారు. భూగరిష్ఠ పరిమితి విధింపు నుండి స్త్రీ ధనపు భూమిని మినహాయించామని మహిళా మండలులు ఉద్యమం నడపాలని, రైతుల కోర్కెలను తెలిపే పోస్టు కార్డులను ప్రభుత్వానికి జిల్లా నలు మూలల నుండి పంపే ఉద్యమాన్ని నిర్వహించాలనికూడాకోరారు. శ్రీ ఆర్. కృష్ణంరాజు మాట్లాడుతూ, అనిశ్చిత ఆదాయంకల వ్యవసాయాన్ని నమ్ముకుని బ్రతికే రైతు, ఉన్న ఆధారం కూడా తగ్గిపోతే వేరే ఉపాధి కల్పించుకోగల అర్హత లేని వాడని, అట్టి రైతు జీవితానికి తగిన హామీ లేకుండా సంస్కరణలు ప్రవేశ పెట్టడం అనుచితం, అమానవీయం అన్నారు. ఇంకా శ్రీయుతులు, మంగళంపల్లి చంద్రశేఖరం, కంభంపెట్టు సుబ్బారావు, చేకూరిలక్ష్మీనారాయణ సంద్య సూర్యనారాయణరాజు, కె. గోపాలకృష్ణ ప్రసంగించారు.

సభలో అత్తిలి నియోజక వర్గం నుంచి కాంగ్రెసు శాసనసభ్యులు శ్రీ కలిదిండి విజయనరసింహరాజు మాట్లాడుతూ ఇలా అన్నారు.

నేనూ రైతునే, రైతుగానే మాట్లాడుతున్నాను. రైతులెవరూ భూసంస్కరణలకు వ్యతిరేకులుకారుకాని, సంస్కరణలేలావుండాలి, అనే విషయంలోనే అందరమూ చర్చిస్తున్నాము. ఈ విధమైన భూసంస్కరణలు రావడానికి కారణం, రైతులలో ఐకమత్యం లేక పోవడమే. స్వతంత్రం రాక పూర్వం కాంగ్రెసు రైతే దేశానికి వెన్నెముక యని రైతులను చాలా ప్రోత్సహించింది. వేలకొలది రైతులే త్యాగాలు చేసి స్వతంత్రం తెచ్చారు. కాని ఈ రోజున రైతులలో ఐకమత్యంలేదు. జిల్లా సభలంటే వేలకొలది హాజరు కావలసినది పందలు మాత్రం వచ్చారు.

రైతులలో ఐకమత్యం ఉంటే ప్రజల వలన ఎన్నుకోబడిన మేమందరమూ శాసన సభ్యులు మీ వెనుక ఉండక ఎక్కడకు పోగలము. మేము మీ వెంట ఉంటే ప్రభుత్వం కూడా మిమ్మనుసరించే ఉంటుంది. కనుక రైతులందరు బాగా సంఘటితం కావలసిందని కోరుచున్నారు. మేము రైతుల న్యాయమైన కోర్కెలన్నింటినీ బలపరుస్తాననీ, వారు చేయబోయే రాయబారాలు వగైరా కృషిలో వారితో ఉంటానని అన్నారు.

తరువాత ఆనంట నియోజక వర్గంనుండి ఎన్నికైన పాలిన శాసన సభ్యుడు శ్రీ గొట్టుముక్కల వెంకన్న మాట్లాడుతూ, వెనుక బ్రిటిషు వారి హయాములో రైతులకు నష్టం కలిగితే చర్య ఏదైనా ప్రభుత్వం తీసికొంటే కాంగ్రెసులోని అతిరథ మహారథులందరూ ప్రజలసందర్శనని సమీకరించి ఎదుర్కొనేవారు. నేను 16 సంవత్సరాల అనంతరం తిరిగి కాంగ్రెసు శాసన సభ్యునిగా ఎన్నుకోబడ్డాను. ఈ మధ్య జరిగిన మార్పులు నాకర్థం కావడం లేదు. వెనుక కాంగ్రెసు ప్రభుత్వం ఏ ముఖ్య చర్య తీసికోదలచినా ముందుగా కాంగ్రెసు శాసనసభ పార్టీలో పెట్టి, పార్టీ గావించిన నిర్ణయాల ప్రకారమే శాసన సభలో చట్టం ప్రవేశపెట్టేవారు. ఇప్పుడు శాసన సభ్యులమైన మాకు కూడా ప్రభుత్వం చర్యలు వీలుగా పత్రికలలో చూచిన తరువాతే తెలవడం జరుగుతోంది. నేను హైదరాబాదులోనే ఉన్నాను. గాని ఈ ఆర్డినెన్సు విషయం ఎవరో మిత్రుడు పత్రికలో పడడం చూచి తన భూమి చాలావరకు పోతుంది. ఏమి చేయడం అని గొల్లుమనగా అపుడు నాకు తెలిసినది. తరువాత అతనిని న్యాయవాదులు తమ భార్యతో విడాకులు తీసికోవలసిందని సలహా యిచ్చారట.

ప్రభుత్వం చేయబోయే శాసనం ముందుగా పార్టీ సమావేశంలో చర్చింపబడడానికే, శాసనం చేసే ముందు దాని మంచి చెడుల నివరుమై రైతు ప్రతినిధులతో ప్రభుత్వం సంప్రతింపేట్లుగానూ, నా శక్తి వంచన లేకుండానూ ప్రయత్నం చేస్తానన్నారు. నేను ఈ శాసన సభ్య పదవి శాశ్వతం అనుకోవడం లేదు. రైతులకు సేవ చేస్తూ ఈ పదవి పోయినా నాకిష్టమే అన్నారు.

తాడేపల్లిగూడెం నుండి ఇండిపెండెంటుగా శాసనసభ్యునిగా ఎన్నికైన శ్రీ ఈలి ఆంజనేయులు మాట్లాడుతూ, శాసన సభ్యులందరూ ముఖ్యంగా కాంగ్రెసు శాసన సభ్యులు శ్రీ కలిదిండి విజయనరసింహరాజుగారివలె ధైర్యంగా తమ అభిప్రాయం చెప్పవలసిన తరుణం వచ్చిందన్నారు. ప్రభుత్వం ఈలాంటి శాసనాలు చేయ ప్రయత్నించడానికి కారణం వారేమి చేసినా, వారి కాంగ్రెసు శాసనసభ్యులు నోరెత్తకుండా చేతులు ఎత్తుతారనే ధైర్యమే. అంతే కాని ప్రభుత్వానికి ప్రజాభిప్రాయంతో పని లేదు. ఈ జిల్లాలోని 10 మంది కాంగ్రెసు శాసన సభ్యులు ధైర్యంగా రైతులను వెంట తీసికొని, తమ అభిప్రాయాలు రైతుల అభిప్రాయాలు ప్రభుత్వానికి తెలియపర్చాలి. ఈ జిల్లాలోని ఇండిపెండెంటు శాసన సభ్యులందరూ రైతుల వెనుక ఉంటాము అన్నారు.

గోపాలపురం నియోజక వర్గం ఇండిపెండెంటు పారిజన శాసన సభ్యుడు శ్రీ సాలి వెంకట్రావు, ఆర్థిక దృక్పథంతో చూచినా, సాంఘిక దృక్పథంతో చూచినా, ప్రభుత్వం తలపెట్టిన ఈ భూసంస్కరణలు, ఎంత మాత్రం సమర్థనీయం కావని అన్నారు.

శ్రీ కలగర రామలింగేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంటులో ఈ భూసంస్కరణల శాసనాలు ఆర్థికంగా అభివృద్ధికరమైనవని చేయబడుచున్నవా, లేక రాజకీయోద్దేశములతో ప్రవేశ పెట్టబడుతున్నవా అనే ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి సిగ్గువిడచి, ఈ సంస్కరణలు రాజకీయోద్దేశంతోకూడినవని విస్పష్టంగాఅన్నారు. అనగా తమ పార్టీ ప్రయోజనాల కోసం చేసేవి గాని, దేశాభ్యున్నతి కోసం కావని వారే అంగీకరించారు. కాంగ్రెస్సు భూసంస్కరణల సంహార్యక్తుడు ఒక నాలికతో, నిర్ణయించబడే గరిష్ట పరిమితి రైతుకు కనీసం వెలకు 1500 నికరాదాయం లుచ్చేదిగా ఉండాలంటూనే, మరో నాలికతో 10—18 ఎకరాలు గరిష్ట పరిమితిగా ఉండాలనడంచాలా విడ్డూరంగా ఉన్నదన్నారు. 10 లేక 18 ఎకరాలు, 18 వేల నికరాదాయం ఎలా సమన్వయం చేస్తారో వారికే తెలియాలి. ఎంత మంచి భూమియైనా, ఎంత హెక్టు వంట పండినా 18 ఎకరాల మీద 18 వేల నికరాదాయం వస్తుందా—

శ్రీ పిన్నమనేని రామచంద్రరావు మాట్లాడుతూ, ఎవర్గ నా హిట్లరు జీవిత చరిత్ర కనక బాగా పరిశీలిస్తే, ఆతడూ తన రాజకీయ జీవిత ప్రారంభంలో జాతీయ సామ్యవాదం ప్రవేశ పెడతానని ప్రజలను నమ్మబెట్టి, సామ్యవాదం మునుగులో అకస్మాత్తుగా నిరంకుశ నియంతయై కూర్చున్నట్లే శ్రీమతి ఇందిరాగాంధికూడా సామ్యవాద ముసుగులో త్వరలోనే నిరంకుశ నియంత కావడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఈ సంస్కరణల పేరిట తమ భూములు ఆస్తులు పోతున్నవని రైతులు భయపడుతున్నారు. ఆస్తులు, భూములు పోయినంత మాత్రానికి అంత బాధ పడవలసినదీ భయపడవలసినదీ లేదు. కాని పోనున్నవి ఆస్తులు భూములు మాత్రమే కాదు. ఈ తరుణంలో రైతులందరూ ప్రజలందరూ ఒక్కటిగాలేచి, ఇందిరా ప్రభుత్వాన్ని అడ్డుకోకపోతే, వారి సర్వస్వాతంత్ర్యములు సర్వహక్కులు కూడా మటుమాయమైపోయే ప్రమాదం ఏర్పడింది. కనుక ప్రజలందరూ ఈ ఉద్యమాన్ని ఎదుర్కోవాలి అన్నారు.

శ్రీ నెక్కంటి జనార్దనరావు స్థానికసంస్థల నియోజకవర్గంలో ప్రస్తుతం కొన్నిచోటలకు జరుగుతున్న ఎన్నికలలో ఈ జిల్లాలోని కాంగ్రెసు ప్రతినిధులలో నొకరు) మాట్లాడుతూ, అవాదిగా ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందనీ, కారణం రైతులు తమ సంఘటిత శక్తిని పెంపుదల చేసికొనక పోవడమేనని అన్నారు. రిక్షా కార్మికులకు చేనేత కార్మికులకూ భయపడే ఈ ప్రభుత్వం రైతులంటే ఏమిచేయని వైఖరితో వ్యవహరిస్తోంది.

రైతులందరూ మేల్కొని, జిల్లాతాలూకా గ్రామ రైతు సంఘాలు ఏర్పర్చుకొని వేలాదిగా సభ్యులుగా చేరవలసిందన్నారు.

అనంతరం ఈ క్రింది తీర్మానాలు సభవారిచే ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి:

శాసన సభ్యులలోనూ, రైతు ప్రతినిధులతోనూ ఏర్పడిన ప్రతినిధి వర్గాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు, ప్రధాన మంత్రి వద్దకూ రాయబారం పంపుటకు తీర్మానించబడింది.

కొన్ని జిల్లాల రైతు ప్రతినిధులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి, ముందుకు కార్యక్రమం నిర్ణయించడానికి తీర్మానించబడింది.

ఏలూరులో ఈ నెల 7వ తేదీన జరగబోయే రాష్ట్ర రైతు మహాసభకు ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైంది.

జిల్లా, తాలూకా, రైతు సంఘాలను ఏర్పాటు చేయుటకు, గుంటూరులో ఈ నెల 14, 15 తేదీలలో మంత్రి శ్రీమతి భవనం జయప్రద ఏర్పాటు చేయనున్న సమావేశానికి ఈ జిల్లా రైతు ప్రతినిధులను పంపుటకు తీర్మానించడమైంది.

ప్రభుత్వంవారు చేసిన ఆర్డినెన్స్ వలన రైతులలో ఆర్థిక సంక్షోభం ఏర్పడి, పరపతి నశించి, భూమి సాగుచేయలేని పరిస్థితి ఏర్పడి ఉత్పత్తి కుంటుపడే ప్రమాదం కలదు కనుక ఆర్డినెన్స్‌ను వెంటనే ఉపసంహరింపవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైంది.

అనంతరము తూర్పు గోదావరిజిల్లా రైతు సంఘాధ్యక్షులు శ్రీ ఏలేటి నారాయణమూర్తి గారు మాట్లాడుతూ, రైతులందరూ గ్రామ సంఘాలు ఏర్పర్చుకుని, వేలసంఖ్యలో సభ్యులు కావాలని, శాసన సభ సమావేశమైనవాడు వేలకొలది రైతులు హైదరాబాద్‌లో ప్రదర్శన చేసే ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ ప్రదర్శనలు గాక, రైతులు ఏ త్యాగం అవసరమైనా చేయడానికి సిద్ధపడి ఆత్మరక్షణ చేసికోవాలన్నారు.

# 'దినఫలం'

నూతన వ్యవహారాలకు: జూన్ 6 మంగళవారం—మధ్యాహ్నం గం 12.9 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది. 7 బుధవారం—మంచిది.

ప్రయాణాలకు: జూన్ 6 మంగళవారం మధ్యాహ్నం గం 12.9 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం సామాన్యం సిద్ధయోగం మంచిది. 7 బుధవారం తిథి మంచిది. నక్షత్రం మంచిది. రాత్రి గం9.6 వరకు ఉత్పాత యోగం మంచిది కాదు. తరువాత మృత్యుయోగం మంచిది కాదు.

(వర్జ్యమును. దుర్ముహూర్తమును గమనించవలెను.)

ఉన్మదినపంచాంగం: జూన్ 6— ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో ఆదాయ వ్యయాలు రెండూ కూడా పెరుగుతాయి. ఇదివరకు మీ యోడల ముభావంగా ఉన్నవారు కూడా యిప్పుడు మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం వుంది. ఉద్యోగంలో ప్రయోజనం గల మార్పులు వస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అవసరమైన వ్యయం జరుగు తుంది. విద్యార్థులు కొంచెం శ్రమ మీద కృతార్థులు కాగలరు.

## 6-6-72 మంగళవారం

శక సం. 1894 జ్యేష్ఠమాసం 16

మేషం

కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమ పడినా ప్రయోజనం ఉండదు. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వ్యతిరేకమైన వార్తలను వింటారు. భరణీనక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. రోహిణీనక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

మీ కంటే పెద్దవారు కూడా కొన్ని వ్యవహారాల్లో మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. పునర్వసూనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కర్కాటకం

ఈ దినం మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. పుష్యమీ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

సింహం

కొన్ని వ్యవహారాల్లో మీ కాలూకు మడుపు వ్యక్తులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆరోగ్యం బాగుండదు. పుబ్బానక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

ప్రయత్నించిన ప్రతి పని సులువుగా నెరవేరగలదు. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా నెరవేరతాయి. ఉత్తరాషాఢనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది

తుల

ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. కొన్ని వ్యవహారాల్లో మీకు అనవసరమైన సంచోలాలు కలుగుతాయి. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు. స్వాతి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. అనూరాధా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

ధనుస్సు

సామాన్యమైన పనులకు కూడా మీరు యెంతో కృషి చేయవలసి వస్తుంది. బంధువులకు సహాయం చేయగలరు. దైవకార్యాలు నెరవేరతాయి. పూర్వాషాఢనక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం

మకరం

ఈ దినం మీ కార్యక్రమాలు సురుకుగా సాగుతాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు జయగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఉత్తరాషాఢనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కుంభం

సమయానికి యేదోఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. పూర్వాభాద్రానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మీనం

ఇది వరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగి పోతాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఉత్తరాభాద్రానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

—ఘనేష్

# రేఖలు

## భూసంస్కరణలు—ఒక విజ్ఞప్తి

ఆర్యా!

మన ప్రభుత్వము వారు త్వరలో భూసంస్కరణల చట్టము చేయనున్నారు. సాంఘిక న్యాయము అనే పేరుతో యీ ఆస్తులగరిష్ట పరిమితుల చట్టములను చేస్తూన్నారు.

వ్యవసాయ భూములపై గరిష్ట పరిమితి 10 నుండి 18 ఎకరములు వరకు పెట్టబోతున్నారు. ముందు యిది ఎంతవరకు వ్యాయమో ఆలోచించాలి. రిజర్వు బ్యాంకు వారి లెక్కల ప్రకారము నూటికి 94 మంది రైతులు ఋణబాధతో వున్నారు. ఈ లెక్కలను బ్యాంకులలోను, ప్రభుత్వములోను అప్పులిచ్చిన వారి సంఖ్యనుబట్టి తయారు చేశారు. ఈ విధముగా గాక పైచేటు వడ్డీ వ్యాపారస్థులదగ్గర అప్పు తీసుకున్న రైతులు దీని క్రిందకు రాలేదు. పైచేటు వ్యాపారస్థుల దగ్గర తీసికొన్న వారిని కూడా లెక్కలోనికి తీసికొంటే నూటికి 99 మంది రైతులు అప్పులబాధలతో అలమటిస్తున్నారు. వీరిపైనే నేడు మన ప్రభుత్వము ఈ శాసనాన్ని తీసుకురానున్నది. మొన్నటి ఆర్డినెన్స్‌తో గ్రామములలో రైతులకు అప్పులు పుట్టకుండు. భూమి తనఖా బ్యాంకుల వారికి 10 యకరములు మించిన రైతులకు అప్పులు యివ్వ వద్దుఅని ఆర్డర్లు పంచారు. గరిష్ట పరిమితికి మించివున్న రైతులలో చాలా మంది భూమి తనఖా బ్యాంకులలో తాకట్టు పెట్టి వున్నది. మరి ఆ భూముల సంగతి ఏమిటి? ఇనిగాక రైతు ప్రయివేటు వ్యాపారస్థుల దగ్గర తీసుకొన్న అప్పులను ఎలా తీర్చాలి? అసలు వీరు ఏవిధంగా గరిష్ట పరిమితి భూములలో ఆదాయము రైతు తన కుటుంబమునకు కావలసిన కనీస విద్య, వైద్యం, వివాహము మొదలగు వాటికి సరిపోతుందా? రైతు బిడ్డల భవిష్యత్తు ఏమిటి? అన్న ప్రశ్నలన్నీ అలాగే మిగిలి పోతున్నవి.

భూముల తరాలను నిర్ణయించుటలో వీరికి యింతవరకు ఒక పద్ధతి వున్నట్లు కన్పడదు. ఒకేవూరిలో అనేక రకములైన భూములు వున్నాయి. అంతేకాదు ఒకేకాలువ ఒకేబోదె క్రింద సాగు అగుచున్న భూములలో బోదె మొదట నున్న చేనుకు బోదె చివర వున్న చేనుకు తేడా వుంటుంది. ఇవి అన్నీ అతి సూక్ష్మముగా పరిశీలించి నిర్ణయించవలసిన విషయము.

స్పీడస్ దేశములో ఒక రైతు స్వానుభవము నిరాద ఒక సిద్ధాంతమును నిర్మయించారు. దానికి ఆర్థికశాస్త్రములో ఎల్ ఆఫ్ డిమినిషింగ్ రిటరన్స్ అంటారు. ఒక రైతు ఒక భూమిలో కొంతవరకు పుట్టల్ని పెంచగలడు. ఆ స్థానము దాటిన తరువాత మనుష్య ఎంత ఎరువు వేసినా ఎంత బలము చేసినా పంట పెరుగదు పరిగదా తరుగుతుంది. ఇది అనుభవము మీద అందరకు తె

ఆంధ్ర యూనివర్శిటీ :

# బి. ఏ. [ఎం.ఆర్.] 3వ సంవత్సరం ఫలితాలు

వాల్తేరు, జూన్ 5 : 1972 ఏప్రిల్ నెలలో జరిగిన బి. ఏ. (ఎం. ఆర్.) మూడవ సంవత్సరం పరీక్షలో కృతార్థులైన అభ్యర్థుల నెంబర్లు. వీరి మార్కుల జాబితాలు 12—6—72న ఆయా కాలేజీ ప్రిన్సిపాలులకు పంపబడును.

## పార్టు II

ఫస్టు క్లాస్ : 4523
6333
8561

సెకండ్ క్లాస్ : 1290 748 69 911
2158 417
3170 282 302 938 56 67 71 72 79 87 95 97 99
4305 07 09 507 31 628 42 43 47 909 22 29
5493 513
6057 128 349 742 860
7180 221 687 96 99
8142 43 504 06 62 841
9206 07 19 345 58 499 500 01 07 12 15 816 30 39 953 59 62 63
10298 627ఎ 883 87 900
11162 78 263 304 06 13 15

థర్డ్ క్లాస్ : 1021 26 27 31 32 37 105 74 77 240 42 79 80 83 85 86 91 92 94 98 409 17 18 23 528 30 33 38 43 49 54 55 56 57 59 724 25 39 40 41 44 45 46 47 49 50 54 60 61 67 75 76 910 14
2164 72 76 77 79 346 47 48 50 53 54 421 558 59 60 61 613 16 19 742 90 802 05 06 08 10 14 16 19 24 26 30 31 33 35 36 38 39 40 41 42 43 44 45 46 47 48 50 51 55 57 60 62 63
3004 07 56 57 58 60 165 223 81 83 84 87 88 306 12 13 33 43 44 45 47 570 72 657 777 79 933 34 39 40 41 43 44 47 48 49 50 52 54 55 57 58 59 60 61 73 74 80 82 84 86 90 96 98
4167 69 273 94 95 96 97 99 302 03 06 08 12 499 505 06 09 12 13 18 19 24 26 27 28 30 638 40 41 45 46 49 50 51 52 53 66 84 91 92 94 96 97 98 99 700 01 02 03 04 05 07 09 11 12 13 17 20 827 28 83 85 907 10 12 23 27 32 46 49
5123 24 26 212 13 307 09 10 12 13 14 15 17 18 19 95 400 01 02 06 09 505 06 07 08 09 10 14 15 16 38 40 43 678 94 820 39 49 53 55 60 990 91 93 94
6026 28 31 58 88 89 90 91 92 93 95 96 97 100 51 55 63 64 70 72 73 74 76 77 78 79 338 40 42 43 44 45 46 52 55 57 59 62 63 64 65 66 67 76 78 79 81 85 90 91 93 613 15 26 27 28 29 30 33 35 36 719 20 40 43 50 801 02 04 52 55 56 57 58 62 72
7005 59 60 61 62 63 120 22 24 75 76 77 78 79 261 92 94 95 96 97 98 99 301 02 04 08 09 11 12 17 18 19 24 26 27 411 13 14 15 77 570 677 78 79 80 82 83 84 85 86 88 89 91 94 97 700 01 74 82 846 47 48 49 50 52 53 54 55 57 61 62 955 60
8061 17 76 116 18 21 24 26 27 28 31 35 36 44 46 47 48 260 329 33 39 40 505 09 10 1 1 12 60 622 42 705 06 08 09 820 22 24 25 26 27 29 33 34 37 38 39 40 42 45 46 51 991 93
9108 94 97 99 200 01 03 04 08 09 10 11 13 14 15 16 17 18 20 21 24 25 26 27 93 326 29 30 31 32 40 41 46 47 48 51 56 57 59 60 64 65 70 73 468 69 70 74 77 78 83 86 87 89 90 92 94 96 98 506 10 11 13 14 602 34 43 759 77 80 92 96 97 98 805 08 09 12 13 14 15 25 31 32 33 34 35 37 38 40 41 42 951 58 60 66
10150 55 55ఎ 60 61 299 305 06 10 18 19 27 28 434 35 36 37 40 41 42 45 48 528 627 28 31 32 34 35 49 50 830 77 85 89 90 91 93 94 95 96 902 03 05 06 07 83
11036 156 57 58 60 63 65 68 69 72 74 76 79 80 264 66 73 75 77 78 82 83 85 86 87 89 90 91 96 97 98 99 302 03 05 07 08 09 10 12 14 16 17 18 454

పార్టు II పూర్తిగా స్వస్థానాలు:—
1023 29 34 10 404 707 08 09 11 13 18 20 33 35 36
2051 55 148 608 730
3043 155 226 32 758 64 65 935 94
4152 493 516 637 875 81
5188 89 92 662 64 861 68
6145 319 561 64 604 09 24
7056 115 16 73 260 74 406 08 539 766
8009 98 256 305 543 978
9141 466 88 631 758 934
10279 41 19 610 978
11025 270

రెండవ సంవత్సరం పరీక్షలు పూర్తి చేయక పోవుట వేరుగాని, పరీక్షలకు హాజరు అగుటవేరుగాని జరుగుటచే పై నెంబర్ల క్లాసిఫికేషన్ జరుగలేదు.

హిస్టరీ :— 1009 22 24 25 30 33 35 36 102 03 04 08 39 40 66ఎ 73 79 276 82 84 87 97 406 12 21 520 31 35 42 45 50 58 658 59 60 710 14 15 17 21 30 52 55 56 57 58 59 63 64 66 68 73 903 60 66 81
2046 49 56 62 63 65 73 77 157 59 60 62 67 68 242 60 62 72 343 45 51 85 404 09 12 85 97 502 20 48 57 82 601 04 05 06 11 12 17 18 21 706 35 44 87 809 11 12 13 15 17 18 20 21 22 23 25 27 28 29 32 53 59 974 75 78 85 86 87
3002 54 61 62 63 131 60 64 69 206 24 50 76 89 90 93 94 300 09 11 14 18 19 21 31 32 39 42 565 66 69 631 68 69 70 71 76 82 87 93 95 731 35 54 55 59 61 78 80 81 86 89 90 91 898 922 24 25 70 81
4097 98 101 11 12 16 28 34
54 66 68 72 246 68 69 70 78 80 93 304 11 14 16 444 45 48 51ఎ 52 91 501 08 17 20 22 33 35 37 38 39 40 681 95 715 16 18 19 22 23 92 95 99 804 20 74 77 79 82 84 86 916 17 24 38 44
5056 75 77 89 121 74 76 93 97 99 209 11 20 22 23 24 304 06 57 58 407 73 74 85 88 511 17 42 46 637 40 41 43 44 45 46 61 63 80 82 86 87 97 700 03 06 846 47 54 67 73 973 75
6027 30 56 98 99 101 02 03 23 24 27 29 34 35 36 38 39 50 53 56 57 66 71 80 81 242 43 44 62 63 88 306 47 48 50 56 58 60 61 87 89 517 21 25 26 31 34 39 42 43 56 57 58 62 66 69 72 608 12 14 16 18 19 20 21 22 25 37 38 41 42 43 44 702 06 16 36 37 45 88 92 805 38 47 51 53 59 66 70 951 73 91 93 94 99
7000 02 98 118 211 12 53 67 71 91 306 21 409 51 64 79 529 48 54 69 652 73 81 90 754 57 58 62 65 69 73 76 78 79 839 64 919 47 53 54 63
8008 13 68 70 74 95 96 97 99 105 25 29 40 228 65 66 68 80 312 17 18 20 42 44 48 55 57 58 59 61 62 63 64 71 73 74 75 507 620 23 39 43 707 55 60 808 21 32 48 53 54 57 59 945 57 79 88 89 92 96 97 98
9110 12 17 21 22 24 25 26 41 47 49 93 95 96 98 202 12 89 94 313 27 33 36 39 49 50 61 62 63 460 67 71 82 85 97 605 08 98 99 604 21 24 35 36 39 39ఎ 40 44 49 50 51 57 750 800 01 02 06 11 19 23 24 950 57
10077 79 81 85 130 34 54 59 62 69 253 67 75 77 82 83 84 93 301 02 09 11 13 14 17 20 21 24 26 433 514 16 29 35 36 37 39 40 42 43 90 91 614 29 30 37 38 39 829 68 70 71 97 99 901 79 81 86 88 90
11019 20 28 33 39 48 49 52 53 147 59 64 70 71 73 77 212ఎ 16 29 67 71 72 74 79 80 81 88 95 419 20 21 21ఎ 29 33 35

ఎకనామిక్స్ : 1103 64 278 394 408 14 15 544 47 712 15 16 21 22 31 42 51 55 915 77 81
2033 65 67 68 150 70 71 263 66 389 97 519 83 10 12 49 54 55 58 59 64 68 70 71 72 73 78 82 84 85 86 87 518 22 29 32 35 37 38 45 46 47 49 51 52 56 57 58 59 61 62 63 64 66 659 63 64 72 73 74 81 95 98 753 56 57 59 60 67 69 71 72 73 76 79 81 83 839 41 42 45 51 56 58 59 64 919 21 24 24ఎ 25 28 30 32 33 43 44 45 46 50 53 54 58 59 64
8002 03 04 08 10 11 13 14 68 72 73 74 75 90 91 96 97 99 111 12 14 17 22 23 25 29 40 41 49 225 26 28 29 31 33 52 62 63 65 66 67 69 70 71 72 75 76 77 79 80 95 98 303 04 06 07 12 13 17 27 28 31 32 34 35 36 38 42 45 46 47 50 52 53 55 57 59 60 65 67
68 493 507 13 47 51 58 616 24 39 43 44 92 701 03 07 10 55 58 59 63 807 28 30 36 43 48 54 55 56 57 59 931 33 36 38 39 40 41 42 43 44 46 47 48 57 58 96 97 98
9107 11 14 15 17 40—ఎ 44 45 86 95 96 98 202 12 89 95 97 98 99 304 08 10 13 14 22 25 27 28 33 34 35 36 37 38 39 42 43 44 50 52 54 55 61 62 63 71 452 55 56 57 58 59 60 72 75 82 91 97 505 08 98 99 603 16 21 24 25 26 33 35 36 37 38 39 39—ఎ 40 41 42 43—ఎ 44 54 55 56 57 91 731 40 41 42 44 45 46 48 49 50 55 60 61 65 69 70 72 87 88 90 91 99 800 01 02 03 06 07 11 17 18 19 20 23 26 27 28 29 935 37 38 39 40 48 50 52 54 57 61 64
10069 70 78 79 83 84 86 113 15 16 17 18 26 27 28 29 30 34 36 37 42 46 54 57 59 164 67 254—ఎ 62 63 64 66 67 67—ఎ 69 73 77 81 82 83 84 88 92 93 97 300 01 02 08 09 11 13 14 17 20 23 24 26 409 16 18 23 27 29 30 32 33 39 46 47 510 13 17 20 21 25 26 27 29 30 31 34 35 36 44 45 46 47 51 52 53 54 56 57 58 59 80 84 90 91 613 14 16 19 21 22 23 25 29 30 33 36 40 41 42 43ఎ 44 51 52 55 815 16 17 29 57 59 63 70 75 76 78 79 84 86 88 92 97 99 901 80 82 85 88 92 93 94.
11027 31 43 44 48 50 52 145 46 59 64 66 70 75 215 29 57 58 59 60 61 65 67 68 69 71 72 74 79 80 81 92 95 415 18 23 29 30 31 33 34

మేతమేటిక్సు ఫస్టుకోర్సు :—1130 31
2397 414
3658
4250 53 436 37 38 39 621 24 29 908
5066 187 367 674 848 50
6012 161 292 332 36 800 959 97
8325 26 27
9290 91 633 733 38 81 82 83 84 85 86 90
10040 41 59 63 70 71 149 518 23 24 84 87 607 24 857 984
11258 412

మేతమేటిక్సు సెకండ్‌కోర్సు :—2493 518
4487 504
5674 824 50 51
6528 960
9781
10064
11029

ఫిలాసఫీ :—1682 716 56 57
3268 348
5084
6269 732 970
7523 965
9772 74 78 79 826 27 28 29 36
10982

సైకాలజీ :—2412 23
3267 69 348 656
4132
5224
6976
7290 462
9632

సోషియాలజీ : 2052 54 69 71 516 748 49
3269 926 62 63 64
4157 831 933 35
5200 02 17 18 19 692
7256 80 81 82 83 303 489 535 36 38 56 58 944 45 59
8002 145 345 650
9144 773 74 78 79
10643ఎ 44 45 48 818
11048

సోషల్ వర్క్సు : 1777 78 79 80 907 08 17 18 73
4281 82 84 85 86 87 88 89 90 317

జాగ్రఫీ : 1722 62 64 65 66 68 902 03 04 07 08 09 12 13 15 17 18 65 76
2031

ఆంత్రోపాలజీ : 7280 81 82 83 84 85 87 88
8145

హెల్త్ సైన్సు : లేదు.
హౌస్ హోల్డ్ మేనేజిమెంట్ : లేదు.
పెయింటింగ్ అండ్ స్కల్ప్చర్ : లేదు

మ్యూజిక్ : 3930 31 32
4164 796
9630
11171

సంస్కృతం : 1403 27ఎ
6805
7456
9148

తెలుగు : 1017 19 33 35 36 402 03 25 27ఎ 535 36 37 39 42 44 50 53 58 773
2076 267 69 330 410 97 555 789 834 49
3156 342 550 737 38 66 928 32 65 68 69 70 75 77 81
4310 11 23 940
5542 46 870 73
6324 71 72 75 608 32 745 808
7004 307 409 553 90 95 963
8134 313 73 74 498 99 500 13 51 710 57 63 832 36 43
9148 366 74 76 820
10246ఎ 429 805
11175 77 217

హిందీ : 2079 331
3157
4176 78 274 75 313 667 824 33
4902 44
5669 706
6560
7269 71 72 313 568 698 951 65
8377
9143 49 629
10652
11023 28 51 230

ఉర్దూ : 2784
4160

ఒరియా : లేదు
ఇంగ్లీషు : 1179
3988
4716 19 23
6611 710 12
7321
8372
9127

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును :— 1170 72 420 506 17 24 25 48 52 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72 657 64 65 66 80 771 72 975
2268 328 90 402 20 503 15 17 56 85 751 837 52 54 58 61 982
3008 141 61 259 66 303 05 07 10 22 24 25 35 38 40 41 573 651 53 92 98 99 756 57 891 95 96 985 92 93
4099 105 18 58 74 77 245 315 442 49 60 96 97 500 14 34 36 937 47 48
5080 290 369 408 10 11 12 13 14 77 96 98 99 500 01 02 03 04 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 36 39 41 45 633 48 68 95 862 66 71 72 75 969 70
6010 13 15 16 126 31 267 68 309 70 74 77 80 82 84 92 540 610 34 708 09 11 39 46 49 91 958 96 98
7003 54 114 21 264 66 320 541 44 657 75 92 93 768
8005 94 103 08 13 32 33 37 39 262 310 11 16 51 56 69 70 72 514 15 640 89 811 12 47 49 58 987 94 99
9000 01 02 03 04 05 06 07 09 10 11 12 14 17 118 19 307 17 19 20 23 24 68 69 75 465 95 502 03 04 09 627 59 821 968 69
10109 43 53 66ఎ 68 262 70 312 428 658 804 14
11047 228ఎ 300 01 11 453

దిగువ నెంబర్ల ఫలితాలు వెలువడుచున్నవి :— 1126 732 34 905
2044 483 547
3046 125 37 646
4365 28
5300 413 638
7540
8102 617 47 937
9187 367 736 52 936 46
10058 145 315 22 699 862
11096 34

ఆంధ్ర యూనివర్శిటీ :

## ఫస్ట్ ఎం. బి. బి. ఎస్. పార్టు I ఫలితాలు

వాల్తేరు, జూన్ 5 : 1972 ఏప్రిల్‌లో జరిగిన 1, 2 సంవత్సరాల ఎం. బి. బి. ఎస్. పరీక్షలలో కృతార్థులైన అభ్యర్థులు:—

పూర్తి పరీక్ష:—47—సి 47—డి 47—ఇ 47—ఎఫ్ 47—జి 47—జె 47—ఎల్ 230 62 63 68 72 77 80 84 92 304 05 08 10 12 22 30 38 40 43 46 54 55 56 57 73 76 77 78 81 83 84 87 97 405 08 11 15 18 19 20 22 23 24 25 27 28 31 34 614—ఎ 27—ఎ 36—ఎ 44—ఎ 48—ఎ 54—ఎ 58—ఎ 60—ఎ 63—ఎ 64—బి 68—ఎ.

ఇంగ్లీషు:—5 11 14 17 20 21 22 24 37 47—ఎ47—జి 47—హెచ్ 254 74 83 89 90 95 96 98 300 15 19 20 31 41 44 45 62 66 68 79 89 98 99 400 02 12 21 26 618 22 25 28 35 45 52.

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును:—267 85 406 13 17 631—ఎ 38.

ఫిజిక్సు:—3 6 7 8 18 26 30 35 36 41 43 45 47ఎ47జి47హెచ్ 251 54 55 58 67 71 75 79 81 85 95 96 98 99 300 15 45 62 94 95 99 412 17 26 35 36 38 39 612 13 15 16 20 23 25 26 30 31 32 34 35 36 37 39 40 41 43 50 51 52 59 62 63 64 67 68 70.

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును:—41—ఎ 248 53 65 90 319 28 35—ఎ 41 50 68 72 400 37 644 45.

కెమిస్ట్రీ:—3 10 12 23 24 37 47—ఎ 47—జి 47—హెచ్ 267 74 83 85 87 89 95 96 300 15 18 19 26 31 45 50 58 62 65 94 95 401 02 04 09 12 17 26 612 15 20 27 31 40 41 43 54 56 59 63 64 67.

నేచురల్ సైన్స్:—1 2 9 10 12 20 22 31 33 36 37 38 41 42 43 45 47 259 64 67 69 74 83 85 88 89 97 311 19 39 53 80 89 92 95 96 98 400 04 09 13 17 617 19 20 25 28 33 35 47 48 49 52 53 54 55 57 58 60 64 66

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును:—47—ఎ 47—జి 47హెచ్ 273 95 335—ఎ 47 50 631 ఎ

దిగువ నెంబర్ల ఫలితాలు నిలిపివేయబడినవి:—16 25 32 367 407 32 642 64—ఎ.

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును:—39 47—బి 247 52 57 61 66 76 91 301 13 14 16 17 19—ఎ 21 24 25 27 32 33 37 42 51 52 59 60 69 75 86 410 29 613ఎ 66ఎ

## సెకండ్ ఎం.బి.బి.ఎస్ పరీక్ష ఫలితాలు

పార్టు I ఫార్మకోలజీ:— 839 40 42 43 44 45 46 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 65 67 68 68—ఎ 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 85 86 87 88 89 91 92 94 95 97 99 900 01 02 03 04 05 06 06—ఎ 07 08 10 11 13
1032 33 34 35 36 37 38 39 41 42 43 45 46 49 50 51 52 53 55 56 57 58 60 61 63 64 67 68 69 70 72 76 77 78 80 81 83 84 85 90 92 93 94 95 96 97 100 01 02 03 04 05 06 07 08 10 11 12 12—ఎ 13 14 15 17 18 19 20 21 24 261 62 64 65 67 68 69 71 72 73 74 75 76 77 78 79 80 82 83 84 86 87 88 89 90 91 92 93 94 95 97 98 99 300 01 02 03 04 06 07 08 09 11 12 14 15 17 18 19 20 22 23 24 26 27 28 30 31 32 33 35.

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును:
884 93
1040 62 89—ఎ 98 312ఎ

## పార్టు II

ఫస్ట్‌క్లాస్:— 947 81 1338
సెకండ్‌క్లాస్: 910 15 16 17 18 22 23 24 27 31 32 33 34 35 37 39 41 42 43 44 45 46 50 52 56 57 58 59 60 61 62 63 64 65 67 68 69 71 72 73 74 75 76 77 78 79 80 83 85 89 90 91 92 93 95 96 98
1128 29 30 33 35 37 39 40 43 44 45 46 47 49 51 52 55 56 58 59 61 63 64 65 66 67 68 69 70 71 72 73 74 76 77 82 85 86 89 90

# ఆంధ్రప్రదేశ్‌కు నైవేలి ప్రాజెక్టు నుంచి విద్యుత్ సరఫరా

## ప్రధానిని కోరినట్లు శ్రీమతి జయప్రద వెల్లడి

స్వకీయ విలేఖరి

ఒంగోలు, జూన్ 5 : ఆంధ్రప్రదేశ్‌కు నైవేలి ప్రాజెక్టునుంచి విద్యుత్‌ను సరఫరా చేయించవలసినదిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని, కేంద్ర జల విద్యుత్ శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావును తాము కోరినట్లు రాష్ట్ర విద్యుచ్ఛక్తి, మహిళా సంక్షేమ శాఖల మంత్రిణి శ్రీమతి బి. జయప్రద ఈమధ్య ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు. ఆంధ్రలో విద్యుత్ కొరతను గురించి తాము ఇటీవల ప్రధానితోను, కేంద్రమంత్రితోను సంప్రదింపులు జరిపామన్నారు.

తమ రాష్ట్రం నుంచి విద్యుత్‌ను ఆంధ్రకు సరఫరా చేయడానికి కేరళ ప్రభుత్వం ఇదివరకే అంగీకరించింది. ఆ విద్యుత్‌ను తమ రాష్ట్రాలమీదుగా పంపడానికి మైసూరు, తమిళనాడు ప్రభుత్వాలుకూడా సమ్మతించాయి.

శ్రీమతి జయప్రద ఇక్కడికి రాగానే కలెక్టర్ శ్రీ టి. రామచంద్ర ప్రసాద్, విద్యుచ్ఛక్తి శాఖ డివిజినల్ ఇంజనీర్ శ్రీ ఆర్. వి. నాయుడు ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఒంగోలు జిల్లాలో మంచినీటి కొరతను గురించి అడిగిన ప్రశ్నలకు బదులు చెబుతూ ప్రజల నుంచి విరాళాల సేకరణపై ఒత్తిడి చేయకుండా, మంచినీటి సరఫరా పథకం అమలుకు ప్రాధాన్యత ఇవ్వడం జరగగలదని ఈ విషయంలో కలెక్టర్ సత్వర చర్యలు తీసికోగలరని ఆమె అన్నారు.

దర్శి ప్రాంతం వెనుకబడిన ప్రాంతం కావడంవల్ల, ఆ తాలూకాలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు క్లస్టర్ స్కీం క్రింద రు 9 లక్షలు ఋణంగా మంజూరు చేయడానికి ఒంగోలు జిల్లా పరిషత్ అంగీకరించిందనీ, ఈ పథకం అమలును గురించి విద్యుచ్ఛక్తి బోర్డును తాము ఒప్పించగలమనీ శ్రీమతి జయప్రద చెప్పారు.

బాపట్ల తాలూకాలోని వృద్ధి సాగరంలో 160 గృహాల కాలనీకి మంత్రి ప్రాతం భోత్సవం జరిపారు. ఈ కాలనీలో మరో 62 ఇళ్లు నిర్మాణంకావలసి ఉంది.





TEXTILES & READYMADES REDUCTION SALE

| | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|
| ఫ్రెంచ్ వాయిల్ ప్రింటెడ్ చీరలు ఒకటికి | రు. 11—00 | 7—50 |
| ఒరిస్సా పిల్కు చీరలు | „ 29—50 | 19—50 |
| మోడి మిల్కు పెరీస్ పాంట్ నిడువు | „ 46—50 | 29—75 |
| జెంట్స్ సమ్మర్ కూల్ శ్లాక్సు | „ 11—00 | 6—50 |
| జెంట్స్ 67% పెరీస్ 33% కాటన్ శ్లాక్స్ ఒకటికి | 35—00 | 18—50 |
| బేబీ ఫ్రాక్సు | „ 4—00 | 2—50 |

ఇంకా అనేక రకములు గలవు

మోహన్ ట్రేడర్స్, పెంబిన్ రోడ్, రాయల్యాంప్స్ ఎదుట, పైభాగ.

దంతవైద్యులు అంటున్నారు

నియమానుసారం రోజూ పళ్లు ఇగుళ్లు తోముకుంటే ఇగుళ్ల బాధలను దంతక్షయాన్ని అరికట్టుతుంది.

ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును సక్రమంగా రోజూ వాడుచున్నవారు అయాచితంగా అంటున్నారు.

"ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును, ప్రతి రోజూ దానిని వాడమని నిర్దేశించిన వైద్యునికి నా మనఃపూర్వక కృతజ్ఞతలు"
(సంతకం) విరూపాక్షపాల్, కలకత్తా.

"మీ ప్రపంచ ప్రఖ్యాతమైన టూత్‌పేస్టును చాలా చిన్నతనం నుండి నియమానుసారంగా రోజూ వాడుతున్నాను ఈ నాటికీ నా పళ్లన్నీ చెక్కు చెదరకుండా వున్నాయి అన్నిటి కంటె ఫోర్‌హెన్స్‌ను ఉత్తమమైనదిగా నేను నమ్ముతున్నాను. అది ఒక దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు కావటమే అందుకు ముఖ్య కారణం"
(సంతకం) ఎస్.ఎస్. ఛటర్జీ, కోయంబత్తూరు.

(బాత్రి మేనర్స్ అండ్ కం. లి., వారి ఏ ఆఫీసులోనైనా ఈ ప్రకటనా పత్రాలను చూడవచ్చును.

సక్రమ దంత సంరక్షణ కోసం, ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును, ఫోర్‌హెన్స్ రబుల్-ఫ్రెక్స్ టూత్‌బ్రష్‌ను, బ్రాత్రి, పుదయం, ఉపయోగించండి....నియమానుసారంగా మీ దంత వైద్యుని వద్దకు వెళ్లండి!

ఉచితం! "దంతములు, ఇగుళ్లు గురించి తీసుకో వలసిన శ్రద్ధ అనే వివరజ్ఞాతమైన రంగుల చిన్న పుస్తకము".

*మీ ప్రతి కోసం 25 పైసల తపాలా బిళ్లలను (తపాలా ఖర్చులకై) మేనర్స్ సెంటర్ అడ్వయిజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం. 10031, బొంబాయి-18 కు పంపండి.

పేరు: _____ వయస్సు _____
చిరునామా: _____

*ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, గుజరాతీ, ఉర్దు, తెలుగు, అస్సామీస్, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, వీటిలో మీకు కావలసిన భాష క్రింద గీతగీయండి.

ఫోర్‌హెన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

105F-182 Tel.

జీవితనౌకాయానంలో ప్రవాహబలం కొంత
మనోబలం మరికొంత!

# రేపే

ఈదిగువ కేంద్రాలలో విడుదల!

ఉదయం 9-51 గంటలకు ప్రారంభం

శ్రీగణేష్ చిత్రాలయ

# శాంతి నిలయం

గిలిగింతల దాంపత్య గాథ

విజయవాడ — శ్రీ దుర్గా కళామందిరం
విశాఖపట్నం — పూర్ణా థియేటర్
విజయనగరం — కల్పనా థియేటర్
మచిలీపట్నం — నవకళా థియేటర్
గుడివాడ — బాలాజి థియేటర్
గుంటూరు — జ్యోతి మహల్
తెనాలి — గైటీ థియేటర్
చీరాల — ప్రసాద్ పిక్చర్ ప్యాలెస్
ఏలూరు — శ్రీవెంకట్రామా టాకీస్
భీమవరం — శ్రీనివాస మహల్
తణుకు — వీరనారాయణ టాకీస్
తాడేపల్లిగూడెం — శ్రీకృష్ణ బాలాజి టాకీస్
నెల్లూరు —
శ్రీకాకుళం —
రాజమండ్రి — మినర్వా టాకీస్
కాకినాడ — ప్యాలస్ టాకీస్
అమలాపురం — శ్రీనివాస్
తిరుపతి — ఐ. యస్. మహల్
కర్నూలు — రాధాకృష్ణ టాకీస్
అనంతపూర్ — శ్రీకంఠం
గుంతకల్ — గీతా
బళ్ళారి — నటరాజ్ 70 MM
కడప — శాయిబాబా మూవీలాండ్

మాటలు-పాటలు: ఆచార్య ఆత్రేయ • సంగీతం: S.P. కోదండపాణి
కెమెరా: V.S.R. కృష్ణారావు W.B.C.A
కథ-సమర్పణ-దర్శకత్వం:
సి. వైకుంఠరామ శర్మ B.A.
ఆంధ్ర: శ్రీలక్ష్మీనారాయణ పిక్చర్స్
వైజాగ్: శ్రీకనకదుర్గా ఫిల్మ్స్ • సీడెడ్: బలరాం పిక్చర్స్
కృష్ణ-విశాఖ-శ్రీకాకుళం: R.K. మూవీస్ • విజయనాడు
తూర్పుగోదావరి: శ్రీలక్ష్మీగణపతి పిక్చర్స్




ఢిల్లీలో ఏ. ఐ. సి. సి. సమావేశానికి వచ్చిన బాంగ్లాదేశ్ ప్రతినిధివర్గం సభ్యులు శ్రీయుతులు అబ్దుల్ రజ్జాక్, ఖుర్షాన్ అలీలు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో మాట్లాడుతున్నారు. చిత్రంలో కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ కూడా వున్నారు.

# విదేశీ తొత్తులయిన ద్రోహులను బంగ్లాదేశ్ ప్రజలు సహించరు

## కార్మిక మంత్రి డాక్టర్ చౌధురి స్పష్టీకరణ

కలకత్తా, జూన్ 5 : బంగ్లాదేశ్‌కు గట్టి పునాది ఏర్పరచడం కోసం తమ ప్రభుత్వం ప్రారంభించిన కొత్త ఆర్థిక, సాంఘిక కార్మిక సంక్షేమ చర్యలను భంగపరిచే ప్రయత్నాలు మానవలసిందని "విదేశీ ఏజెంట్లు కవ్వింపు దాడుల"ను బంగ్లాదేశ్ కార్మికమంత్రి డాక్టర్ బహూర్ అహ్మద్ చౌధురి నిన్న కోరారు.

భారత్—బంగ్లాదేశ్ మధ్య స్నేహంలో చీలిక తేవడానికి కూడా ఈ ఏజెంట్లు కృషి చేస్తున్నారని శ్రీ చౌధురి అన్నారు.

దేశభక్తియుతులైన లక్షలాది బంగ్లాదేశ్ ప్రజలు "కొద్ది మంది ద్రోహుల హేయమైన సవ్వాగాల"ను ఎన్నటికీ సహించబోదని, "విదేశీ తొత్తులు ఏర్పరచే చర్యలు" విరమించాలని ఆయన హెచ్చరించారు.

బంగ్లాదేశ్‌లో పారిశ్రామిక సంబంధాల విధానాలను గురించి యిక్కడి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్‌లో ప్రసంగిస్తూ, సోషలిజం సాధనకు బంగ్లాదేశ్ ప్రభుత్వం మవుకిక చర్యలు గైకొన్నదని డాక్టర్ చౌధురి తెలిపారు. జూట్, బట్టలవంటి 253 ప్రధాన పరిశ్రమలు కొన్ని తేయాకుతోటలు జాతీయం చేయబడినవని ఆయన పేర్కొన్నారు.

కార్మికసంఘాల పరస్పర శత్రుత్వాన్ని విడనాడి, ఉత్పత్తిని, సమర్థతను పెంచడంలో క్రియాశీలకమైన, శక్తివంతమైన పాత్ర నిర్వహించాలని డాక్టరు చౌధురి కోరారు.

బంగ్లాదేశ్‌లో అంగబలానికి కొరతలేదని, నిపుణులంతా పనివారే కొరతగా వున్నారని చెబుతూ, కార్మికులకు శిక్షణ నివ్వడానికి విస్తృత శిక్షణా కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన తెలిపారు.

పశ్చిమ బెంగాల్ కార్మిక మంత్రి శ్రీ ప్రదీప్ భట్టాచార్య కూడా ప్రసంగించారు.

# రాయ్‌గంజ్, మాల్దా, జాంనగర్‌లో ఉప ఎన్నికలు

## ప్రశాంతంగా పోలింగ్

కలకత్తా, జూన్ 5 : రాయ్‌గంజ్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు, మాల్దా, జాంనగర్ నియోజకవర్గాల నుంచి శాసనసభకు నిన్న జరిగిన ఉపఎన్నికలలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

రాయ్‌గంజ్ పార్లమెంటరీ ఉప ఎన్నికలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర రే భార్య శ్రీమతి మాయారాయ్ కాంగ్రెస్ ముక్కోణపు పోటీని ఎదుర్కొంటున్నారు.

శ్రీ సిద్ధార్థశంకర రే ముఖ్యమంత్రి అయిన తర్వాత లోక్‌సభ సభ్యత్వానికి ఆయన రాజీనామా చేసినందువల్ల ఖాళీ ఏర్పడింది.

మాల్దా నుంచి శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలో ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర రే యుండిపెండెంట్ అభ్యర్థిలో ముఖాముఖి పోటీ చేశారు. శ్రీ రే ఎన్నిక కోసం ఒక కాంగ్రెస్ అభ్యర్థి ఈ స్థానానికి రాజీనామా చేసినందున ఈ ఖాళీ ఏర్పడింది.

24 పరగణాల జిల్లాలోని జాంనగర్ శాసనసభ నియోజకవర్గంలో కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ ప్రసన్నఘోష్ రాజీనామా వల్ల ఖాళీ ఏర్పడింది. ఇక్కడ ఉపన్నికకు ఆరుగురు అభ్యర్థులు పోటీ చేశారు. ఈ నియోజకవర్గాల్లో జూన్ 6న హోట్లలెక్కింపు జరుగుతుంది.

---:o:---

# ఆంధ్రప్రదేశ్‌లోని శతాధిక వయోవృద్ధులు

( 4వ పేజీ తరువాయి )

రాజ జీవించటానికి కారణాలు కనబడ్డవి.

18. ఈ వయోవృద్ధులలో చాలామంది ఏడవ వెంటనే నారుగానే ఒకటా రెక్కలలో నడవాలు రాబడ్డారు. అంటే ఏ విధమైన ఉత్పాదన వ్యాపారంలో పాల్గొనడానికి తగిన తెలివి దార్ఢ్యము, శక్తి వారిలో జవజీవ ఉడిగి పోలు ఉండవచ్చును. అయితే గిరాకులు, వికాసపట్టణం, తూర్పు గోదావరి జిల్లాలోని పన్నా ప్రాంతాలలో కొందరు యిండా పని చేయగల్గిన రోజుల్లో ఉన్నారుగానే నడవాలు రాబడ్డారు.

19. ఆంధ్రదేశ పల్లెలైన నుమాయాబాద్ నగర్, యిస్, కరీంనగర్, నిర్మల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలలో ఈనాడు వయోవృద్ధులైనవారిలో ఏ బట్టలూ కూడా పనిచేసే పర్యాయం లేదు. మూడు పేరుబడలేదు.

20. మిగిలిన ప్రాంతాలలో పెద్దవాళ్లు చాలా గొడవ పడే పట్టు పనులు, మూడు సంవత్సరాలు నుండి నిలుచున్న గల వారిగా పనులు చేయబడ్డారు. అంటే స్వస్థచిత్తాన వెంటనే కాదు. ఇక రాష్ట్రంలో ఏ ఒకటో పట్టణాలలోనే మిగిలిన ప్రాంతాలలోను స్వేచ్ఛాలు చాలా నెలలు వయోవృద్ధులు లేరు.

ఒకవేళ మనం చరిత్రను పరిశీలించినట్లయితే పూర్వం ప్రజలు మానసిక, ఆర్థిక పరిస్థితులు గురించి, ఎక్కువ విహారాలగురించి నుంచి మంచిగా అభివృద్ధి అయ్యారు గురించి పెద్దవాళ్లుగా మారుతూ ఎక్కువగా ఎక్కువ జీవించి ఉంటారు. కొన్ని ప్రదేశాలలో ప్రజలు స్వస్థచిత్తాలలో ప్రత్యేక పరిస్థితులు ఏమీ కొన్ని ప్రత్యేక పరిస్థితులు — ఎలాగ గమ్యాలు కోసం పరిస్థితులలో ఉండటమే కాకుండా వంటవాటిని గురించి ఉంటారు. చిన్న ప్రదేశాలన్నీ ఇంకా ఉపయోగపడ్డ శక్తి విషయాలలో మరికొన్ని దేశాలలో ఆదేశ యీ సర్వేక్షణలు కూడా ఉండే చెప్పబడింది. అయితే యీ విషయం ఆంధ్రకే కాకపోయినా, ఏదేశం జరుగుతుంది జీవించాలని కోరుకొనే వారికైనా తప్పక చేయగలుతుంది.

# వ్యాగన్ల కొరతవల్ల కాగితం నిల్వలు

## రాజమండ్రిలో పరిస్థితి

రాజమండ్రి, జూన్ 5 : వారం రోజులుగా వేగన్లు కేటాయింపు జరుగనందున పేపరు నిల్వ గోదాములలో సుమారు రెండువేల టన్నుల వివిధ రకాలైన కాగితం నిల్వలు ఉండిపోయాయి. గోడౌన్లు కొరతేని కారణంగా 220 టన్నుల నుండి 180 టన్నులకు కాగితం ఉత్పత్తి తగ్గించవలసి వచ్చినదని తెలుస్తున్నది. రోజుకు సుమారు 10 నుండి 12 పరకు వేగన్లు అవసరం కాగా గత 8 రోజుల నుండి 4 లేక అంతకు తక్కువగా లభ్యం కావడంవల్ల కాగితం నిల్వలు ఉండిపోయినవి అని తెలుస్తున్నది.

వేగన్ల కొరత ఇదే విధంగా కొనసాగితే పేపరు ఉత్పత్తి పూర్తిగా నిలిచి పరిస్థితి ఏర్పడగలదని నిల్వ ఇన్‌చార్జి కార్యదర్శి శ్రీ ఆర్. కె. మహేశ్వరి పత్రికల వారికి తెలియజేశారు. కొత్తగా భావంవల్ల గత రెండు రోజుల నుండి ఉత్పత్తి తగ్గించడం జరిగిందన్నారు.

రైల్వేమంత్రి, రైల్వేబోర్డు అధ్యక్షుడు దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు, ఇతర ఉన్నత అధికారులకు వేగన్లు కావాలని తెలియ చేస్తున్నామన్నారు. వ్య. వి.

---:o:---

# తమిళనాడులో నేత్ర చికిత్సా శిబిరాల నిర్వహణ

రు. 9 లక్షలనిధి సేకరణ

మద్రాసు, జూన్ 5 : శ్రీ కరుణానిధి 49 వ జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయబడిన నేత్ర చికిత్సా శిబిరానికి నిధుల కోసం 9 లక్షల రూపాయలు మొత్తం వసూలు చేయబడింది.

రాష్ట్ర మంతటా ఏర్పాటు చేయబడ్డ 100 నేత్ర చికిత్సా శిబిరాలలో మొదటి శిబిరానికి పల్లవరం పనిమంలోని ఆసుపత్రిలో మద్రాసు మేయర్ ప్రారంభోత్సవం జరిగింది.

# బంగ్లాదేశ్ ఆర్థికాభివృద్ధికి భారత్-బంగ్లా ప్రజల సమిష్టి కృషి

## భారత—బంగ్లా యువజన సంఘం జాతీయ సదస్సు ప్రారంభిస్తూ లోక్‌సభాపతి ధిల్లాన్ ఉద్బోధ

న్యూఢిల్లీ, జూన్ 5 : అఖిల భారత భారత్—బంగ్లాదేశ్ యువజన సంఘం ప్రథమ జాతీయ సదస్సుకు లోక్‌సభాపతి శ్రీ ధిల్లాన్ నిన్న యిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

బంగ్లా యువజన ప్రతినిధివర్గం, ఇద్దరు అవామీలీగ్ నాయకులు శ్రీయుతులు కౌర్బాన్ అలీ, అబ్దుర్‌రహీమ్, కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ కేంద్రనాయకులు ప్రారంభ సమావేశానికి హాజరయ్యారు.

ప్రజాస్వామ్యం, సోషలిజం, మతాతీత తత్వం అనే ఆదర్శాలకు భారత్, బంగ్లాదేశ్ కట్టుబడి ఉన్నవని, యిటీవలి సంఘటనల కారణంగా చిన్నాభిన్నమై పోయిన బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థను కొంత చక్కదిద్దడానికి ఉభయ దేశాలలోని ప్రతివారు ప్రత్యేక కృషి చేయడం అవసరమని ఆయన అన్నారు.

అస్సాం సంఘం అధ్యక్షురాలు డాక్టర్ సరోజినీ మహిషి మాట్లాడుతూ, భారత్, బంగ్లాదేశ్ యువజనుల స్నేహం పరస్పర గౌరవం, త్యాగం, ఉభయ దేశాలకు సేవ ప్రాతిపదికగా ఏర్పడినట్టిదని చెప్పారు. ఉభయదేశాల ప్రజల మధ్య సన్నిహిత, నిరంతర సంబంధాలు, సమిష్టి లక్ష్యసాధనకు సంబంధించిన కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొనడం ద్వారా యీ స్నేహం మరింత బలపడగలదని ఆమె అన్నారు.

భారత్‌లో బంగ్లాదేశ్ హైకమీషనర్ డాక్టర్ ఎ. ఆర్. హాబిల్ మాట్లాడుతూ, బంగ్లాదేశ్ యువజనులు స్వాతంత్ర్య పోరాటంలో చరిత్రాత్మకమైన పాత్ర నిర్వహించారని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ వినోదనకు భారత ప్రభుత్వం ప్రజలు నిర్వహించిన పాత్రకు కృతజ్ఞత తెలుపుతూ, "మా బాధ్యత మీకు పూర్తిగా తెలుసును"ని ఆయన అన్నారు.

# పి.సి.సి. కార్యదర్శి పదవికి ఎం.పి. కృష్ణారావు రాజీనామా

ఆంధ్రపత్రిక ప్రత్యేక

హైదరాబాద్, జూన్ 5 : రాష్ట్ర మంత్రిగా నియమించబడిన కృష్ణా ప్రదేశ్ కాంగ్రెస్ కార్యనిర్వాహక సంఘం ప్రధాన కార్యదర్శి పదవికి శ్రీ ఎం. వి. కృష్ణారావు రాజీనామా చేశారు.

మంత్రులుగా నియమించబడినవారు పార్టీ కార్యనిర్వాహకులుగా వుండడం సరుపడదని తాను ఏ. ఐ. సి. సి. అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఎమ్మెల్యే చేసిన సూచన కృష్ణా శ్రీ కృష్ణారావు రాజీనామాచేయడం జరిగింది.

అయితే రాష్ట్ర కాంగ్రెస్‌కు ఎన్నికలు జరిపి, పార్టీని పునర్వ్యవస్థీకరించేవరకు శ్రీ కృష్ణారావు ప్రధాన కార్యదర్శిగా కొనసాగవలసిందని శ్రీ ఇస్మాయిల్ కోరారు.

శ్రీ ఇస్మాయిల్ నేడు ఈ విషయాన్ని పత్రికా విలేకరులకు తెలియజేశారు.

పార్టీ పునర్నిర్మాణం జరిగే వరకు ప్రస్తుత కార్యనిర్వాహకులు అందరూ తమ తమ పదవులలో కొనసాగడానికి అనుమతి నివ్వవలసిందని తాను ఏ. ఐ. సి. సి. అధ్యక్షుని కోరినట్లు కూడా శ్రీ ఇస్మాయిల్ చెప్పారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుత కార్యనిర్వాహకులు మరి కొంత కాలం కొనసాగడం అవసరమని తాను ఏ. ఐ. సి. సి. అధ్యక్షునికి తెలిపానని ఆయన అన్నారు.

ఆ ప్రత్యేక పరిస్థితులు ఏమిటన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, ఇటీవల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసినట్లుగా అనేక వందలమంది కాంగ్రెస్‌వాదులపై వచ్చిన ఆరోపణలపై చర్యలు తీసుకోవడానికి ఆ కాలంలోనే కార్యనిర్వాహకులుగా వున్న వారందరి సహకారం అవసరమవుతుందని, ఆ పని పూర్తయ్యేవరకు వారు కొనసాగడం సబబని శ్రీ ఇస్మాయిల్ చెప్పారు.

# గుడివాడలో కొత్త సినిమా థియేటర్

గుడివాడ, జూన్ 5 : గుడివాడ పట్టణ నుండి సమీపంలోనుండి బాస్కర టాకీస్ అనే పేరుతో సినిమా థియేటర్ త్వరలో ప్రారంభం కాబోతున్నది. ఈ థియేటర్ సీటింగ్ ఫోర్‌గ్లాస్ హాల్‌తోనే కాకుండా రాయల్ బాక్స్ (ప్రైవేట్స్)తోను ఎర్. సి. ఎ. విన్డరీ బాక్స్ సౌండ్ సిస్టమ్‌తో అమర్చారు. ఈ థియేటరులో 1143 మందికి కూర్చుని చూడగలిగే సీటింగ్ కాకుండా బాల్కనీ నుండియు రెండువైపులా బాక్సులు సీట్లు, 30 పుష్‌బాక్ తో అమర్చిన ఒక బాక్సు ఏర్పరిచారు. స్త్రీ, పురుష ప్రేక్షకులకు విడివిడిగా విశ్రాంతి గదులతో ఫానులు, నుంచి నీటి సదుపాయములు కలిగిన వాష్‌రూమ్ టాయిలెట్లు అమర్చారు. థియేటర్ తగిన ఎత్తులో ఉండుటవలన సీటింగ్‌కు పాడిస్, స్లాస్టరింగ్ ఏర్పరుచుటవలన, బయటనున్న హాలులో చల్లగా ఉండుటకు వీలు కలుగుతుంది. మొన్న పత్రికావిలేకరులకు థియేటర్ మేనేజింగ్ పార్టనర్సు శ్రీయుతులు పిన్నమనేని వేణుగోపాలరావు, దేవులపల్లి కోటేశ్వరరావులు హాలు యొక్క విశేషములు వివరించారు. శ్రీ పిన్నమనేని సోదరులు ఆంధ్రదేశము మొత్తం మీద ఒక అత్యుత్తమమైన సినిమా థియేటర్ నిర్మించి తమ కళాత్మకతను నిరూపించుకొన్నారు.

మేనేజరు శ్రీ ఎం. శేషగిరిరావు స్వాగతం చెప్పారు.

# శ్రీ కరుణానిధికి ఆంధ్రప్రదేశ్ మంత్రి కానుక

మద్రాస్, జూన్ 5 : ప్రస్తుతం నగరంలో వున్న ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖ మంత్రి శ్రీ ప్రభాకరరెడ్డి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి 49వ జన్మదినోత్సవ సందర్భంగా మొదటి అయనను కలుసుకొని నేత్ర చికిత్సా శిబిరానికి వంద రూపాయలు బహూకరించారు.

తమిళనాడు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ, రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. కె. షా మధురై నుంచి ఒక సందేశం పంపించారు.

ద్రవిడ కజగమ్ నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామినాయకర్ గూడా శ్రీ కరుణానిధి ప్రజాసేవ చేయటానికి వీలుగా చిరకాలం వర్ధిల్లాలని ఆశిస్తూ, శుభాకాంక్షలు పంపించారు.

స్వర్గీయ అన్నా చూపిన పథం నుంచి విడిపోకుండా తమిళనాడు ప్రజలకు దేశ ప్రజలకు మధ్యలో సేవ చేయగలనని శ్రీ కరుణానిధి తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేశారు.



తప్పకచూడండి!
హిందీ చిత్రాలను మరి మిస్తారేంటి!... అని చూసినవారంతా ముక్తకంఠంతో అంటున్నారు!...
డూండీ సమర్పించు
త్రిమూర్తి ప్రొడక్షన్స్ వారి
గూడుపుఠాణి
కలర్
శ్రీవిజయ weekly నిర్మాతలు: బాబ్జీ-జి. సాంబశివరావు • దర్శకత్వం: మీలక్ష్మీ దీపక్

నేటి రాత్రి 9—30 గంటలకు వివిధ భారతిలో గూడుపుఠాణి గురించి మహిళలతో కూర్చిన ప్రత్యేక కార్యక్రమం వినండి.

నాకు బట్టలను అతి తెల్లగా ఉతికే పౌడరు కావాలి
నాకు రంగు బట్టలను అత్యంత ప్రకాశవంతముగా ఉతికే పౌడరు కావాలి
నాకు బట్టలకు, చేతులకు ఎంతో నిరపాయమైన పౌడరు కావాలి

మీగౌరవ మహిళలారా! మీరు పొర్తిగా వేరైన అవసరములు. కనుక మూడు వేరైన ఉతికే పౌడర్లు కావాలా?
"అబ్బే అవసరము లేదు." అంటారు మా పరిశోధనా సాంకేతిక నిపుణుడు. "ఆ మూడు అవసరములను ఒక్కే ఉతుకు పౌడరు ద్వారా తీరుద్దాము"
దాని పేరేమనగా:

క్రొత్త త్రివిధోపయుక్తమైన డెట్

* క్రొత్త డెట్ హెచ్చు తెల్లని పౌడరు—దుస్తులను అతి తెల్లగా ఉతుకుటకు మేలు రకపు పదార్థము.
* క్రొత్త డెట్ అదనముగా బట్టలను శుభ్రపరచే శక్తి గలది. అంటివున్న మట్టిని కూడ వదలించి, రంగు బట్టలను ప్రకాశవంతముగా చేస్తుంది.
* క్రొత్త డెట్ యిచ్చే సమృద్ధియైన నురుగులో ఒక ప్రత్యేకమైన మృదువుగా చేయు పదార్థముంది. అది బట్టలకు ఎంతో నిరపాయమైనది మరియు చేతులకు ఎంతో మృదువుగా ఉంటుంది!

క్రొత్త సైజులు: ఇవి 200, 400, 600, 800, 1000

Shilpi-HPMA 61E/71 Tel


Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 75667 & 75226